RNI:TS-28-0030298

తెలంగాణ

డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 254 గురువారం, అక్టోబర్ 01, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

సిరిసిల్ల గడిని నేలమట్టం చేద్దాం

ఇదే మన ప్రతిజ్ఞ

■ సిరిసిల్లలో కేటీఆర్ గడ్డపై అడుగుపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హవా ప్రదర్శించారు.


■ భారీ ఎత్తున పాదయాత్రతో ర్యాలీగా వెళ్లి బహిరంగ సభలో గులాబీ నేతలపై విమర్శల బాణాలు కురిపించారు.



సిరిసిల్ల: ముఖ్యమంత్రి హోదాలో సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఉత్సాహంగా సాగింది. కేటీఆర్ అడ్డాలో తమ బలాన్ని నిరూపించేలా కీలక నేతలు, శ్రేణులు, నేతన్నలతో సీఎం మూడు కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లక్ష్యంగా కొంతకాలంగా పదునైన ఆరోపణలు చేస్తూ వస్తున్న రేవంత్ రెడ్డి... తన విమర్శలు పదును మరింత పెంచారు. సిరిసిల్ల వాసులకు జరిగిన అన్యాయం, బీఆర్ఎస్ పాలనతో జరిగిన నష్టాన్ని వివరిస్తూ జోరుగా విమర్శలు ఎక్కుపెట్టారు. బహిరంగ సభకు భారీ ఎత్తున తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, స్థానికులు, జిల్లా వాసులతో సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసిన మొనగాడిని మంత్రివర్గంలోకి తీసుకోవాలని మనసులో మాట వెల్లడించారు. సిరిసిల్ల చేనేత కష్టాలు, కాళేశ్వరం ముంపు సమస్యలను ప్రధానంగా ప్రస్తావిస్తూ రేవంత్ రెడ్డి ప్రసంగం సాగింది. 2009 నుంచి కేటీఆర్‌ను సిరిసిల్ల ప్రజలు గెలిపించారని, అయినా ఆయన నేతన్నల ఆత్మహత్యలను ఆయన ఎందుకు ఆపలేకపోయారని, గల్ఫ్‌కు వలసపోతున్న కార్మికులను ఎందుకు ఆపలేకపోయారని నిలదీశారు. మీ కుటుంబాలను ఆదుకోవడానికి అణాపైసా సాయం చేయలేదని, ఒక్క రోజైనా కేసీఆర్ కుటుంబం మీ గురించి ఆలోచన చేసిందా? ప్రజలను రేవంత్ అడిగారు. కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకుని ఉద్యమానికి ఊపిరి పోసింది కరీంనగర్ జిల్లా కాదా? ప్రశ్నించారు. 2009లో కరీంనగర్‌ను వదిలి పాలమూరుకు ఎందుకు వలస వచ్చారని, కరీంనగర్ ప్రజలను కేసీఆర్ వంచించి, మోసగించారని నిలదీశారు. మానేరు వాగులో గోయ్యి తీసి పాతి పెడతామంటే కేసీఆర్ పాలమూరుకు పారిపోయి వచ్చారని, అక్కడ కేసీఆర్‌ను గెలిపిస్తే రాష్ట్రం వచ్చాక మమ్మల్ని వంచించారని తెలిపారు. మమ్మల్ని కృష్ణా నదిలో ముంచి గజ్వేల్‌కు పారిపోయి వచ్చారని, మా వలసలు, ఆత్మహత్యలు ఆగలేదని, మా జీవితాల్లో వెలుగు రాలేదని వెల్లడించారు. రాష్ట్రంలో సంపన్న కుటుంబంగా రూ.లక్ష కోట్ల ఆస్తులు సంపాదించారని, ఎన్ని బాత్రూమ్‌లు, చిప్పలు కడిగితే రూ.లక్ష కోట్ల ఆస్తులు వస్తాయని విరుచుకుపడ్డారు.

మహిళలకు ఏసీ బస్సుల్లోనూ

ఉచిత ప్రయాణం



విజయవాడ: తమ ప్రభుత్వం 120 ఏళ్ల నాటి ఇళ్ల స్థలాల పట్టాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడలోని మకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సొంత ఇల్లు అనేది పేదల జీవితకాల స్వప్నమని, దీని కోసం 40 నుంచి 50 ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారు ఎందరో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 26,401 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. ఎన్టీఆర్ జిల్లాలో లబ్ధిదారులకు సగటున 130 గజాల స్థలానికి పట్టాలు అందించినట్లు చెప్పారు. ఇది పేదల ఆత్మగౌరవానికి కట్టబెట్టిన పట్టాభిషేకమని, వారి చిరకాల వాంఛను నెరవేర్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో డబుల్ ఇంజన్ సర్కార్ ఇప్పుడు జెట్ స్పీడ్‌తో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తోందని చంద్రబాబు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని, కూటమి ప్రభుత్వం ప్రతీ పేదవాడికి న్యాయం చేసేందుకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు విశాఖ, మంగళగిరి, విజయవాడ కార్యక్రమా లతో కలిపి సుమారు 60,000 పట్టాలు పంపిణీ చేశామని, వాటి విలువ సుమారు రూ.52,000 కోట్లు ఉంటుందని వివరించారు. లబ్ధిదారులు ఈ ఆస్తిని అమ్ముకోవద్దని, భవిష్యత్ కోసం కాపాడుకోవాలని సూచించారు. మహిళల కోసం 'స్త్రీ శక్తి' పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నామని, భవిష్యత్తులో ఏసీ బస్సులను కూడా కొనుగోలు చేసి వాటిలోనూ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

పేరు మార్చినంత మాత్రాన సిద్ధాంతం,

నాయకత్వం మారదు



హైదరాబాద్ : పార్టీ పేరును టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మార్చినంత మాత్రాన తమ సిద్ధాంతం, ఆలోచనా విధానం, నాయకత్వం మారబోవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. "నా పేరు షారుఖ్ ఖాన్ అని పెట్టుకుం టే నేను షారుఖ్ ఖాన్ అయిపోతానా?" అని ఆయన ప్రశ్నించారు. ఇండియా టుడే కాన్‌క్లేవ్ లో మాట్లాడిన ఆయన, పార్టీ పేరు మార్పుపై వివరణ ఇచ్చారు. తెలుగు సినిమాలు పాన్-ఇండియా స్థాయిలో విజయం సాధిస్తున్నప్పుడు, తెలుగు గడ్డపై పుట్టిన రాజకీయ పార్టీ కూడా జాతీయ స్థాయిలో ఎందుకు విస్తరించకూడదని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను దేశంలోని ఇతర ప్రాం తాలకు విస్తరించాలనే ఉద్దేశంతోనే పార్టీ పేరు మార్చామని తెలిపారు. రెండేళ్లలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, కాంగ్రెస్ పాలనపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఆయన జోస్యం చెప్పారు. తదుపరి సీఎం కేసీఆరేనని, తాను కాదని ప్రజలు కోరుకుం టున్నారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్‌లపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. మత ప్రాతిపదికన దేశాన్ని విభజించేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు.

జాతీయస్థాయిలో మెరిసిన ఏపీ.. అధికారులకు చంద్రబాబు ప్రత్యేక అభినందనలు



అమరావతి : డిజిటల్ పాలన, సాంకేతిక ఆవిష్కరణలలో ఆంధ్రప్రదేశ్ మరోసారి జాతీయ స్థాయిలో తన సత్తా చాటిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రానికి చెందిన రెండు కీలక ప్రభుత్వ విభాగాలకు ప్రతిష్ఠాత్మక అవార్డులు లభించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారాలను సాధించిన ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్ (ఏపీడీసీ), సమాచార, పౌర సంబంధాల శాఖ (ఐడీపీఆర్) అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినం దించారు. వివరాల్లోకి వెళితే, అమరావతి క్వాంటమ్ వ్యాలీకి సంబంధించి చేపట్టిన డిజిటల్, సోషల్ మీడియా ప్రచారం, అవగాహన కార్యక్రమానికి గాను ఏపీడీసీకి గోల్డ్ అవార్డు దక్కింది. దేశవ్యాప్తంగా అత్యంత పరిమిత సంఖ్యలో ప్రకటించిన గోల్డ్ అవార్డులలో ఒకటి మన రాష్ట్రానికి దక్కడం గర్వకారణమని సీఎం పేర్కొన్నారు. ఈ గుర్తింపు రాష్ట్ర ప్రభుత్వం టెక్నాలజీ వినియోగంలో ఎంత ముందుందో చాటుతోందని అన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి జగన్ చేరుతారంటూ

ప్రచారం జరుగుతున్న వేళ.



హైదరాబాద్ : వైసీపీ అధినేత జగన్ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరే అవకాశాలున్నా యంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని రేపుతున్నాయి. జగన్, మమతా బెనర్జీ, శరద్ పవార్ వంటి కాంగ్రెస్ పార్టీ మాజీ నేతలు తిరిగి సొంత గూటికి రావాలని ఆయన పిలుపునిచ్చారు. వారంతా పార్టీలోకి వస్తే అందరికంటే తానే ఎక్కువ సంతోషిస్తానని అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్ 2026లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డితో కలిసి పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకున్న భట్టి... జగన్‌తో నేరుగా పనిచేయకపోయినా, పాత నేతలంతా తిరిగి వస్తే దేశాన్ని, పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేసినవారవుతారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నేతలను కులం కోణంలో చూడకూడదని, తామిద్దరం ఐక్యంగా, సమష్టి నిర్ణయాలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నామని వివరించారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వంపై భట్టి తీవ్ర విమర్శలు చేశారు. తాము చెల్లించే ప్రతి రూపాయి పన్నుకు బదులుగా తెలంగాణకు కేవలం 43 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోందని మండిపడ్డారు. ఇదే సమయంలో, ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయని, ఇది బీజేపీకి లబ్ధి చేకూర్చేలా ఉందని ఆరోపిస్తూ... చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలను ఆయన సమర్థించుకున్నారు. ఇవి ఉచితాలు కావని, పేదలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చి, వారి కొనుగోలు శక్తిని పెంచడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే చర్యలని స్పష్టం చేశారు.

గ్రామసభల నిర్ణయాలకు ప్రాధాన్యం'.. వీబీ జీ రామ్ జీ అమలుపై

మంత్రి సీతక్క సమీక్ష



హైదరాబాద్, సెప్టెంబర్ 30: వీబీ జీ రామ్ జీపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిస్థితులపై సమీక్ష చేపట్టారు. గ్రామాల్లో పనుల గుర్తింపు, ఉపాధి కల్పన, పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి క్షేత్రస్థాయి సమస్యలపై మంత్రి ఆరా తీశారు. అమలులో గ్రామ పంచాయతీల పాత్ర, బాధ్యతలపై దిశానిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు అం దేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. పనుల ఎంపికలో గ్రామసభల నిర్ణయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఉపాధి పనుల్లో పారదర్శకత, నాణ్యత, జవాబుదారీతనానికి పెద్దపీట అని మంత్రి తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా మండల, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి, గ్రామాలకు అభివృద్ధి, అమలును మరింత పటిష్ఠం చేయా లని మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో 12 వేల మంది కిపైగా సర్పంచులతో పాటు పంచాయతీ , ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల,పాల్గొన్నారు.

ఆసియా క్రీడల్లో స్వర్ణం.. చికిత, సాహిల్‌కు

సీఎం రేవంత్ అభినందనలు



హైదరాబాద్, సెప్టెంబర్ 30: ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన చికిత, సాహిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఆసియా క్రీడల్లో తెలంగాణ ఆర్చరీ క్రీడాకారిణి చికిత స్వర్ణ పతకాన్ని సాధించింది. మిక్స్‌డ్ కాంపౌండ్ ఆర్చరీలో చికిత-సాహిల్ జోడీకి గోల్డ్ వరించింది. దీంతో ఒకేరోజు రెండు స్వర్ణాలు సాధించిన చికిత.. 2028 లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. ఈ క్రమంలో ఆసియా క్రీడల్లో సర్ణం సాధించిన పెద్దపల్లికి చెందిన చికిత ప్రతిభపై ముఖ్యమంత్రి ప్రశంసలు కురిపించారు. చికిత విజయం తెలంగాణ క్రీడా చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు. చికిత పట్టుదల క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.కాగా.. ఆసియా క్రీడలు 2026లో కాంపౌండ్ ఆర్చరీలో మిక్స్‌డ్ టీమ్ విభాగంలో చికిత, సాహిద్ జోడి స్వర్ణపతకాన్ని కైవసం చేసుకుంది. ఈరోజు(బుధవారం) జరిగిన ఫైనల్లో దక్షిణ కొరియాకు చెందిన పార్క్ జంగ్యూన్, చోయ్ యోంగ్‌హీ జోడీని షూట్‌ఆఫ్‌లో ఓడించి చికిత, సాహిల్ జోడి స్వర్ణం సాధించింది. ఫైనల్‌లో 157-157తో సమం కావడంతో విజేతను నిర్ణయించేందుకు షూట్‌ఆఫ్ నిర్వహించారు. ఈ సమయంలో చికిత, సాహిల్ ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా బుల్స్‌ఐని కొట్టడంతో భారత్ ఖాతాలోకి మరో పసిడి వచ్చి చేరింది.

సిరిసిల్ల ఏమైనా శత్రు రాజ్యమా..? రేవంత్ రెడ్డి

సిరిసిల్ల చూసి నేర్చుకొని రా

సిరిసిల్ల: సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు తనదైన స్టైల్‌లో చురకలంటించారు. లీడర్లు ఎక్కడికైనా ఎందుకు పోతరు.. ఒక ముఖ్యమంత్రి ప్రజలకు సేవ చేయాలి. ఈయన దండయాత్రకు పోతడట.. దండయాత్ర చేయడానికి ఏమైనా శత్రు రాజ్యమా..? యెనకట రాజులు పక్క దేశం మీద దండయాత్ర చేస్తుండేవాళ్లు. సిరిసిల్ల తెలంగాణలో లేదా..? అని ప్రశ్నించారు. 4 వేల మంది పోలీసులు.. పొద్దున 4 గంటల నుంచి నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను, ఉద్యమకారులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లలో పెడుతున్నారు. దేనికోసం పోతున్నవ్ సిరిసిల్లకు. బీఫోర్ కేటీఆర్.. ఆఫ్టర్ కేటీఆర్ ఏందో ఒక్కసారి సిరిసిల్ల ప్రజలను అడగండి వాళ్లు చెప్తరని హరీశ్ రావు హితవు పలికారు. ఎంత ఆదర్శంగా.. ఎంత అద్భుతంగా సిరిసిల్ల తయారైందో.. కేటీఆర్ రాకముందు సిరిసిల్ల ఎట్లుంటే.. కేటీఆర్ ఎమ్మెల్యే అయిన తర్వాత ఎట్లా మారిందో ఆ సిరిసిల్ల ప్రజలను అడుగు.. వాళ్లు చెప్తరని రేవంత్ రెడ్డికి సూచించారు. నువ్వు బయట నుంచి కొంతమంది గూండాలనో, కార్యకర్తలనో, సివిల్ డ్రెస్‌లో పోలీసోళ్లను పెట్టుకొని పోయినంత మాత్రాన సిరిసిల్ల ప్రజల తలరాతలు మారవన్నారు. సిరిసిల్ల ఆదర్శనియోజకవర్గం అయిందంటే.. అక్కడున్నరైతులకు కాళేశ్వరం జలాలు వచ్చినయంటే.. మానేరు మీద చెక్‌డ్యామ్‌లు వచ్చినయంటే..సిరిసిల్ల మున్సిపాలిటీ ఆదర్శంగా అభివృద్ధి జరిగిందంటే.. దాని వెనుక కేటీఆర్ కృషి ఉంది. నిజంగా నువ్వు ప్రజల మనసు గెలవాలంటే మేం పని చేసినదానికంటే ఎక్కువ పని చేయ్.. ఎక్కువ పథకాలు ఇయ్యు.. ఎక్కువ డబ్బులు ఇచ్చి ప్రజల మనసు గెలవాలి కానీ.. పోలీసోళ్లనో, గూండాలనో పెట్టుకొని దండయాత్ర చేస్తానంటే..నీ మాటలను ప్రజలు హర్షించరు.

వికారాబాద్ జిల్లాలో ఉద్రిక్తత..
ముగ్గురిపై కత్తితో దాడి

చౌడాపూర్, అక్టోబర్ 1 (తెలంగాణ డైలి న్యూస్) :
వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం మల్కాపురం గ్రామంలో ఒక దారుణమైన ఘటన చోటు చేసుకుంది.?గ్రామంలోని కొండపై ఉన్న దేవాలయం దగ్గర వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న సీసీ రోడ్డుపై కొందరు మొక్కజొన్న గింజలను ఆరబోశారు. ?అదే సమయంలో అదే గ్రామానికి చెందిన చిన్న కుర్వ చందు అనే పంతొమ్మిదేళ్ల యువకుడు ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. ?ఆ యువకుడు తన ట్రాక్టర్ తో అటుగా వచ్చి ఆరబోసి ఉన్న మొక్కజొన్న గింజలపై నుంచి ట్రాక్టర్ ను పోనిచ్చాడు. అలా మొక్కజొన్నలపై ట్రాక్టర్ తో తొక్కించడం చూసి స్థానికంగా ఉన్న కంకట్ల శివకుమార్ తీవ్రంగా ప్రశ్నించాడు. ?మొక్కజొన్నలను ఎందుకు అలా తొక్కించావని నిలదీయడంతో నిందితుడు చందు శివకుమార్ ను బూతులు తిట్టాడు. ?ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ అక్కడి నుండి ఆవేశంగా వెళ్లిపోయాడు. అయితే కాసేపటి తర్వాత ఆ యువకుడు మళ్లీ ట్రాక్టర్ పై అక్కడికే తిరిగి వచ్చాడు. ?తన వద్ద ఉన్న కత్తిని బయటకు తీసి అక్కడున్న వారిపై విచక్షణారహితంగా దాడికి దిగాడు. ?కత్తితో దాడి చేయడంతో కంకట్ల శివకుమార్ కుడి భుజానికి తీవ్ర గాయమైంది. అలాగే శివకుమార్ ఎడమ కణతకు కూడా కత్తి గాట్లు పడి రక్తగాయాలయ్యాయి.?ఈ



గొడవను ఆపేందుకు మధ్యలో వచ్చిన చాకలి హరికృష్ణపై కూడా నిందితుడు కత్తితో దాడి చేశాడు.

హరికృష్ణ కుడి చేతిపై కత్తి తగలడంతో ఆయన కూడా తీవ్రంగా గాయపడ్డాడు.
అంతటితో ఆగకుండా కుమ్మరి రాఘవేందర్ పై కూడా నిందితుడు కత్తితో విరుచుకుపడ్డాడు. ?ఈ దాడిలో కుమ్మరి రాఘవేందర్ శరీరానికి ఎడమ వైపు తీవ్ర గాయాలయ్యాయి. అకారణంగా కత్తితో దాడి చేసి ముగ్గురిని తీవ్రంగా గాయపరిచాడు. ?ఈ ఘటనపై బాధితురాలు కంకట్ల లక్ష్మమ్మ పోలీసులకు వెళ్లి ఫిర్యాదు చేసింది. ?తన కొడుకుపై, ఇతరులపై కత్తితో దాడి చేసిన చిన్న కుర్వ చందుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

జగద్గిరిగుట్టలో ఘనంగా 'అంగన్ మిలన్' సేవా కార్యక్రమం

అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలకు సన్మానం



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30:
సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా జగద్గిరిగుట్ట డివిజన్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం 'అంగన్ మిలన్' సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరకల సుధ వారిని పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మహిళా సాధికారతకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో చిన్నారులు, గర్భిణుల ఆరోగ్య సంరక్షణకు అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు.కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

వేల సంఖ్యలో ఓట్ల తొలగింపు..
ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తారా..

- పరిగిలో సిపిఎం ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాస్తారోకో

?పరిగి, అక్టోబర్ 1(తెలంగాణ డైలి న్యూస్) :
కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని, ప్రత్యేక పరిశీలన ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించడాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నేడు సిపిఎం ఆధ్వర్యంలో పరిగి బస్‌స్టాండ్ ముందు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య, కె. నర్సమ్మ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైన రాజ్యాంగ హక్కు అని, అర్హులైన పౌరుల పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగించకుండా ఎన్నికల సంఘం పూర్తి పారదర్శకతతో వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు.పరిగి నియోజకవర్గంలో మొత్తం రెండు లక్షల డెబ్భై ఆరు వేల రెండు వందల అరవై ఓట్లు ఉండగా, ముసాయిదా జాబితాలో రెండు లక్షల ఇరవై మూడు వేల నాలుగు వందల నాలుగు ఓట్లు మాత్రమే ప్రచురితమయ్యాయని సిపిఎం పేర్కొంది. మృతి చెందిన వారు, రెండు చోట్ల ఉన్నవారు, వేరే ప్రాంతాలకు మారినవారు తదితర కారణాలతో యాభై రెండు వేల ఎనిమిది వందల ఏభై ఆరు ఓట్లు తొలగింపు జాబితాలో ఉన్నారని, మరో ఎనిమిది వేల తొమ్మిది వందల పద్దెనిమిది మంది ఓటర్లకు మ్యాపింగ్ కాలేదని తెలిపారు. అలాగే అరవై నాలుగు వేల ఐదు వందల అరవై ఎనిమిది మందికి నోటీసులు జారీ చేసి, వారు అధికారుల ముందు తమ భారత పౌరసత్వాన్ని నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.
ఇంత పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగింపు, మ్యాపింగ్ కాకపోవడం, నోటీసుల పరిధిలోకి రావడం పట్ల ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. ఒక్క అర్హులైన ఓటరు పేరు కూడా తప్పుగా తొలగించకుండా ప్రతి కేసును వ్యక్తిగతంగా పరిశీలించి, తగిన అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం స్వయంగా ప్రత్యేక పరిశీలన ప్రక్రియలో ఓటర్ల పేర్లను వెతికేందుకు, నోటీసులకు పత్రాలు సమర్పించేందుకు, దావాలు–



–అభ్యంతరాలు దాఖలు చేసేందుకు సదుపాయాలు కల్పించినట్లు పేర్కొంది.
ప్రధాని నరేంద్ర మోదీ, భాజపా ప్రభుత్వం ఎన్నికల వ్యవస్థను తమ రాజకీయ ప్రయోజనాలకు అనుకూలంగా ఉపయోగించుకుంటున్నారని పలు ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నారని వెంకటయ్య అన్నారు. ముఖ్యంగా ఓటరు జాబితాల సవరణ, ప్రత్యేక పరిశీలన ప్రక్రియపై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. అయితే ఈ ఆరోపణలపై ఎన్నికల సంఘం తన ప్రక్రియ చట్టబద్ధమైనదేనని, నిర్ణయాలు నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని చెబుతోందని కూడా పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఎవరి రాజకీయ ప్రయోజనాలకు అనుకూలంగా కాకుండా, రాజ్యాంగ బద్ధమైన స్వతంత్ర సంస్థగా పారదర్శకంగా పనిచేయాలి. ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘమే ఓటర్లలో అనుమానాలు కలిగించే పరిస్థితి ఏర్పడకుండా పూర్తి వివరాలను ప్రజల ముందుంచాలని వెంకటయ్య డిమాండ్ చేశారు.పరిగి నియోజకవర్గంలోని తొలగింపు, మ్యాపింగ్ కానివి, నోటీసుల జాబితాలను గ్రామాల వారీగా బహిరంగపరచాలని, ప్రతి ఓటరుకు తన అభ్యంతరం వ్యక్తం చేసుకునే అవకాశం కల్పించాలని, అర్హులైన ఓటర్లందరి పేర్లను తుది జాబితాలో పునరుద్ధరించాలని సిపిఎం డిమాండ్ చేసింది.ఓటు హక్కు కోసం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, తమ పేరు ముసాయిదా ఓటరు జాబితాలో ఉందో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలి, పేరు లేకపోతే వెంటనే చట్టబద్ధమైన దావా లేదా అభ్యంతరం దాఖలు చేయాలని సిపిఎం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు యూ. మల్కయ్య, ఎండీ హబీబ్, ఎహ్. సత్యయ్య, రఘురాం, మహిపాల్ రెడ్డి, సీఎహ్. సత్యయ్య, చెన్న రెడ్డి, మోహన్, వెంకటయ్య, రాంచేంద్రయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి..
రికార్డులు తిరిగివ్వాలి

అక్టోబర్ 1న ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా: సర్పంచ్ దుర్గం సరోజ

కొమరం భీం/బెజ్జూరు, సెప్టెంబర్ 30
గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని, అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా తీసుకెళ్లిన రికార్డులను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 1న ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు బెజ్జూరు గ్రామపంచాయతీ సర్పంచ్ దుర్గం సరోజ తెలిపారు.సర్పంచ్‌గా ఎన్నికై తొమ్మిది నెలలు పూర్తయిన నేపథ్యంలో గ్రామపంచాయతీ నిధులతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టానని ఆమె పేర్కొన్నారు. అయితే మూడు నెలలుగా చేసిన పనులకు సంబంధించిన బిల్లులను అధికారులు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.జూలై 14న అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీల సందర్భంగా గ్రామపంచాయతీ రికార్డులను తీసుకెళ్లారని, ఇప్పటివరకు వాటిని తిరిగి ఇవ్వలేదని సరోజ పేర్కొన్నారు. దీనివల్ల గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలుగుతోందన్నారు. తాను దళిత సర్పంచ్ కావడం వల్లే ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె ఆరోపించారు.పెండింగ్ బిల్లుల చెల్లింపు, రికార్డుల తిరిగి అప్పగింత కోసం చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని గ్రామస్తులను సర్పంచ్ దుర్గం సరోజ కోరారు.



మూడుచెక్కలపల్లిలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

బ్యాంకింగ్ సేవలు, రుణాలు, బీమా పథకాలు, సైబర్ మోసాలపై సూచనలు



నల్లబెల్లి, సెప్టెంబర్ 30): మూడుచెక్కలపల్లి గ్రామంలో గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు, రుణాలు, బీమా పథకాలు, సైబర్ మోసాలపై అవగాహన కల్పించేందుకు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి యూనియన్ బ్యాంకు వరంగల్ జిల్లా ప్రధాన జిల్లా నిర్వహణాధికారి జీవన్‌కుమార్ హాజరై బ్యాంకు లావాదేవీలు, బంగారు రుణాల పునరుద్ధరణ, పంట రుణాలపై వివరించారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను నిర్ణీత సమయంలో చెల్లిస్తూ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలన్నారు.సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీవన్‌కుమార్ సూచించారు. ఓటీపీ, పిన్, బ్యాంకు ఖాతా వివరాలను ఇతరులతో పంచుకోవద్దని చెప్పారు. సైబర్ మోసానికి గురై నగదు కోల్పోతే వెంటనే 1930 సహాయ నంబరుకు ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బర్ల యాకయ్య, సుభాష్ సునీత దంపతుల కుమారుడు రోహిత్ ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా ఆయనను జీవన్‌కుమార్ సన్మానించి అభినందించారు.కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు క్షేత్రస్థాయి అధికారి గోవింద్ చవాన్, ఆర్థిక అక్షరాస్యత కేంద్ర ప్రతినిధి భాస్కరచారి, గ్రామ సర్పంచ్ సపావట్ కవిత దేవునాయక్, ఉప సర్పంచ్ ఇస్లావత్ స్వరూప, బ్యాంకు మిత్ర అడ్డగట్ల శంకర్, ఆర్థిక అక్షరాస్యత కేంద్ర సలహాదారు హారిక, నరేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నాలుగు దశాబ్దాల దార్శనికత: లయన్స్ క్లబ్ బాలానగర్ తన ఆరోగ్య సంరక్షణ పరిధిని విస్తరిస్తుందన్నారు...కే ధన శేఖర్ రెడ్డి చైర్మన్....

బాలానగర్ అక్టోబర్ 01 (పీపుల్స్ న్యూస్)
దాదాపు నలభై సంపత్సరాలుగా, బాలానగర్ లయన్స్ క్లబ్ ఈ ప్రాంతం అంతటా పదివేల మంది రోగులకు ఉచిత వైద్య సహాయం అందిస్తూ, అందరికీ అందుబాటులో ఉండే ఆరోగ్య సంరక్షణకు ఒక మూలస్తంభంగా నిలుస్తోంది. ఇది ఎల్. వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌కు అనుబంధంగా ఉన్న, చూడీన ధృవీకరణ పొందిన 24 పడకల ఆరోగ్య సంరక్షణ కేంద్రమనీ పేర్కొన్నారు.ఇటీవల జరిగిన ఒక సమావేశంలో, బాలానగర్ శాఖ గౌరవ చైర్మన్ లయన్స్ ధనశేఖర్ రెడ్డి గారు, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ యొక్క శాశ్వత లక్ష్యాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. 107 సంవత్సరాల క్రితం స్థాపించబడిన ఈ ప్రపంచ సంస్థ, ప్రత్యేక కంటి సంరక్షణ, వేగవంతమైన విపత్తు ప్రతిస్పందన, బాల్య క్యాన్సర్ సహాయం మరియు నిరంతర ఆకలి నివారణపై దృష్టి సారిస్తూ అనేక ప్రధాన రంగాలలో పనిచేస్తోందని అన్నారు.ఆ ప్రపంచ దార్శనికతకు ప్రతిబింబంగా, బాలానగర్ కేంద్రం శస్త్రచికిత్స మరియు చికిత్సలలో అసాధారణమైన 99.7% విజయ రేటును కలిగి ఉంది. అత్యంత శిక్షణ పొందిన వైద్య బృందం మరియు అత్యాధునిక రోగ నిర్ధారణ పరికరాలతో నడిచే ఈ కేంద్రం, కంటిశుక్లం, రెటీనా మరియు నరాల వ్యాధుల చికిత్సలతో సహా సంక్లిష్టమైన కంటి



సమస్యలకు సమగ్ర సంరక్షణను అందిస్తుంది. వారు ఉచిత ఇంట్రాక్యులర్ లెన్స్ (xరూ) శస్త్రచికిత్సలు, సమగ్ర ఔట్ పేషెంట్ కంటి సంరక్షణ, దంత వైద్య శిబిరాలు, మధుమేహ పరీక్షలు మరియు పిల్లల చికిత్సలను కూడా నిర్వహిఇస్తున్నామని అన్నారుఅధిక ప్రమాదం ఉన్న మరియు అత్యవసర వైద్య ప్రక్రియల కోసం, ఈ క్లబ్ ప్రఖ్యాత ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రితో బలమైన వైద్య సహకారాన్ని కొనసాగిస్తోంది. భవిష్యత్తులో, బాలానగర్ లయన్స్ క్లబ్ తన పరిధిని నేత్ర వైద్యానికి మించి విస్తరిస్తోంది. స్థానిక సమాజం యొక్క పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి, విభిన్నమైన, తక్కువ ఖర్చుతో కూడిన వైద్య సేవలను అందించేలా రూపొందించిన ఒక కొత్త మల్టీస్పెషాలిటీ క్లినిక్ బ్లాక్ నిర్మాణం ప్రస్తుతం జరుగుతోంది.చర్చను ముగిస్తూ లయన్స్క్లబ్ చైర్మన్ ధనశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, 1917 నుండి చాలా జరిగిందని, కానీ ఒక విషయం మాత్రం మారలేదని అన్నారు --- అదే వారి సమాజాలలో లయన్స్ యొక్క సేవ, అంకితభావం మరియు నాయకత్వం. ఆయన ఇంకా మాట్లాడుతూ, సుమారు 14 లక్షల మంది లయన్స్ సభ్యులు, 48,000 క్లబ్‌లు, 200కు పైగా దేశాలు ఉన్నాయని, ప్రతి సమాజం ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లకు మనం త్వరగా స్పందించగలమని, అంతేకాకుండా మన పొరుగువారిని మరియు అవసరంలో ఉన్నవారిని ప్రోత్సహించగలమని, వారికి సేవ చేయగలమని ముక్తకంఠంతో హామీ ఇచ్చారు.

రైతులకు ఏఐ అండ.. 'భారత్ విస్తార్' యాప్

రంగారెడ్డి: జిల్లాలో మొత్తం 27మండలాల్లో రైతులు పలు రకాల పంటలను సాగుచేస్తారు. జిల్లాలో ఈ వానాకాలంలో ఐదు లక్షల ఎకరాల్లో పలు రకాల పంటలు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనా వేయగా ఇప్పటివరకు 3.61 లక్షల ఎకరాల్లోనే పంటలు సాగవుతున్నాయి. వీటిలో 1.37లక్షల ఎకరాల్లో వరి, 1.61 ఎకరాల్లో పత్తి, కూరగాయలు, ఉద్యానవన, తదితర పంటలను సాగు చేశారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులకు యాప్‌ల ద్వారా వాతావరణ పరిస్థితులు, పంల సాగు, మార్కెటింగ్‌కు సంబంధించిన అన్ని అంశాలను వెల్లడించేందుకు ప్రభుత్వాలు సిద్ధమయ్యాయి. పంపుసెట్లు, నిఘా నేత్రాల నిర్వహణ, ఎరువులు, విత్తనాల కొనుగోలు, ఇతర అవసరాలకు రైతులు సెల్‌ఫోన్‌ను వినియోగిస్తున్నారు. ప్రస్తుతం విస్తార్ యాప్‌తో రైతన్నలు సెల్‌ఫోన్‌ను మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దుకునే అవకాశం కలిగింది. ప్రాంతీయ భాషలో యాప్ సేవలు లభ్యమవుతుండటం వారికి మరింత అనుకూలంగా మారింది.యాప్ సేవలు ఇలా.రైతన్న తన పంట పొలంలో నిలబడి పంటకు ఆశించిన చీడపీడ, తెగులుకు సంబంధించిన ఫొటో తీసి పంపిన



వెంటనే ఆ రోగమేమిటి, ఏ మందు వాడాలి, ఎంత మోతాదులో వాడాలి? తదితర వివరాలు క్షణాల్లో అందిస్తుంది. రైతు తాను సాగు చేయాలనుకున్న పంట వివరాలు అందిస్తే మేలైన వితనాలు ఎక్కడ లభిస్తాయి, ఎంత విత్తనం అవసరం అనే వివరాలు అందిస్తుంది. ఏ పంట అయినా చేతికందిన తర్వాత మార్కెట్లో అమ్మితే లాభాలు వస్తాయో తెలుపుతుంది.ఓఓఓ.యిజూస్ట్రఏ కాలంలో ఏ పంట సాగు చేయాలో వాతావరణ పరిస్థితులను అంచనావేసి చెబుతుంది. ఈదురుగాలులు, భారీ వర్షాలు, వడగండ్లు తదితర వాతావరణ సూచనలందించి పంటనష్టం కాకుండా కాపాడుతుంది. సారవంతమైన నేలలు ఉన్న జిల్లాలో ప్రధానంగా వరి, పత్తి, మొక్కజొన్న పంటలతోపాటు ఇతర వాణిజ్య పంటలు సాగు చేస్తున్న రైతులు ఈ యాప్‌ను వినియోగిస్తే అధిక ప్రయోజనం పొందే అవకాశం ఉంటుందని వ్యవసాయవినియోగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతులకు యాప్‌లతో స్మార్ట్‌గా వ్యవసాయం చేసుకునే వీలు కల్పిస్తున్నాయి. పంటలు సాగుపై ఏఐ, ఇంటర్నెట్, ఆప్ థింగ్స్, డ్రోన్ రోబోటిక్స్‌పై ఇప్పటికే రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తున్నారు. ఎరువుల నియంత్రణతో పాటు అవసరం మేరకు ఎరువులు అందేలా కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఎ?ఫఎ?స(ఫ్రేం వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్)పేరుతో యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది.వాతావరణం, వర్ష సూచన తేమ, ఎండ, తుఫాన్ తదితర సమాచారం తెలుసుకునేందుకు వీలుగా మౌసం, మేఘదూత్ యాప్‌లు పని చేస్తున్నాయి. జాతీయ చీడపీడల నిఘా వ్యవస్థ ద్వారా నేషనల్ పెస్ట్ సర్వేలైన్స్ సిస్టం పేరిట మొబైల్‌యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో రైతులకు సాగు సలహాలు అందేలా కేవీకే శాస్త్రవేత్తలు అన్నపూర్ణ కృషి ప్రసార్ యోజన కింద పేర్లు నమోదు చేసుకున్న రైతుల సెల్‌ఫోన్లకు సమాచారం చేరవేస్తున్నారు. వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు రైతులకు వాయిస్ మేసేజ్‌లు చేరవేస్తారు. సేంద్రియ రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం టీజీ ఆర్గానిక్స్ పేరిట యాప్ ప్రవేశపెట్టింది. కిసాన్ సంచార్, గ్రామ ఫోన్ అనే యాప్‌ల ద్వారా పంటల సంరక్షణ, దిగుబడికి సంబంధించిన సలహాలు సూచనలు పొందవచ్చు.

గాంధీ జయంతి: అక్టోబర్ 2న హైదరాబాద్‌లో మాంసం దుకాణాలు బంద్



హైదరాబాద్:మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని 2026 అక్టోబర్ 2న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోని అన్ని మాంసం విక్రయశాలలు, వధశాలలను మూసివేయాలని అధికారులు ఆదేశించారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఆదేశాల ప్రకారం, జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న గొర్రెలు, మేకలు, పశువుల వధశాలలతో పాటు అన్ని రకాల రిటైల్ మాంసం, బీఫ్ దుకాణాలను అక్టోబర్ 2న పూర్తిగా మూసివేయాల్సి ఉంటుంది. జీహెచ్ఎంసీ చట్టం-1955లోని సెక్షన్ 533(బి) ప్రకారం, స్టాండింగ్ కమిటీ తీర్మానం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.ఈ నిబంధనలను కఠినంగా అమలు చేసేందుకు తమ సిబ్బందికి సహకరించాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్లను జీహెచ్ఎంసీ కోరింది.

సిరిసిల్లలో చేసిన అభివృద్ధిలో పదిశాతం చేయగలరా



హైదరాబాద్, సెప్టెంబర్ 30: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడు తూ.. రేవంత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ సీఎం అంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కట్టిన వాటికి రేవంత్ రిబ్బన్ కట్ చేస్తు న్నారని విమర్శించారు. కరీంనగర్ కలెక్టరేట్ కేసీఆర్ ఆనవాళ్లు కాదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ ఆన వాళ్లు లేకుండా చేస్తానని.. ఆయన కట్టినవే ప్రారంభిస్తున్నారని మండిపడ్డారు.తెలంగాణలో కాంగ్రెస్ తల్లిని నిలబెట్టారని ఎమ్మెల్యే అన్నారు. రెండు సంవత్సరాల్లో మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తల్లిని ప్యాక్ చేసి గాంధీ భవన్‌కు పంపుతామన్నారు. సిరిసిల్లలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన సభకు జనం రావడం లేదని అన్నారు. సిరిసిల్లలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన అభివృద్ధిని సీఎం రేవంత్ రెడ్డి చూడాలన్నారు. సిరిసిల్ల అభివృద్ధిలో పదిశాతం కొడంగల్‌లో చేసి చూపెట్టాలని సవాల్ విసిరారు. రేవంత్ సొంత గ్రామంలో కరెంట్ ఇవ్వడం లేదని పాడి కౌశిక్ రెడ్డి విమర్శలు గుప్పించారు.

యూరియా యాప్‌తో ఇక్కట్లు

లక్షెట్టిపేట(మంచిర్యాల): ఆన్‌లైన్‌లో యూరియా బుకింగ్‌తో రైతులకు ఇక్కట్లు తప్పడం లేదు. వ్యవసాయానికి సంబంధించి ప్రస్తుతం అన్ని ఆన్‌లైన్ యాప్‌లతో కొనుగోలు చేసే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ప్రస్తుతం యూరియాతో పాటు డీఏపీ, పొ టాస్, 20.20అన్ని కూడా ఆన్‌లైన్ చేసుకోవాలని ఎక్కడ స్టాక్ ఉంటే అక్కడ నుంచి తెచ్చుకోవాలన్న నిబంధనలు పెట్టడంతో రైతులు నానా తంటాలు పడుతున్నారు. కొంత మంది రైతులకు యాప్‌లపై అవగాహన కూడా లేకపోవడం ఒకెత్తయితే మరికొంత మందికి అసలు స్మార్ట్ ఫోన్లుకూడా లేకపోవడం మరో సమస్య. చేసేది లేక చాలా మంది తమ బంధువులు, తెలిసిన వాళ్లతో బుక్ చేసుకోవాల్సిన పరిస్థితి.ప్రభుత్వం రైతులకు అందించే యూరియా, డీఏపీ, పొటాస్, 20.20 సాగుకోసం రైతులు పొందాలంటే యా ప్‌లో బుక్ చేసుకోవాలి. అది బుక్ చేసుకోవాలంటే ముందుగా స్మార్ట్ ఫోన్



కలిగి ఉండాలి. అంతే కాకుండా ఆధా ర్ కార్డుతో అనుసంధానం అయిన ఫోన్‌నంబర్ కలిగి ఉండాలి. దీంతో పాటు రైతుకు సంభందించిన పట్టాదారు పాసు పుస్తకం సైతం ఫోన్ నంబర్‌కు లింక్ ఉండి పూర్తి వివరాలను యాప్‌లో పొందుపర్చాలి. ఆతర్వాత సంబంధిత యాప్‌లో అడిగిన విధంగా బుక్ చేసు కో వాలి. ఇలా రైతులు బుక్ చేసుకోవాలంటే సుమారు 20 నుంచి30నిమిషాలు మోబైల్‌లో బుక్ చేసుకుంటేనే రైతులకు కావాల్సిన సరుకులు పొందగలుగుతారు.ఎకరాకు ఒక బస్తా చొప్పున రైతులు అష్టకష్టాలు పడి ఇతరుల సాయం కోరి బుక్ చేసుకున్న సరుకు ఇదే మండలంలో ఉండా లేక పక్క మండలంలో ఉన్న ఫర్టి లైజర్ దుకాణాల్లో ఉందా రైతులకు మెజెజ్ రావడంతో రైతులు ఆటోలోనే ఇతర వాహనాల్లోనో అక్కడికి వెళ్లి సరుకులు కొనుక్కోవాల్సి వస్తుంది. రైతులు అలా దూర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకోవడం వల్ల రైతులపై రవాణా భారం కూడా పడటంతో పాటు రైతుల సమయం చాలా వృథా అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాకు చదువు రాదు. సెల్ ఫోన్ వాడుడు రాదు. నాకున్న పొలంలో నేను సాగు చేసుకుంటున్న. నాకు ఇప్పుడు యూరియా కావాలంటే బుక్ చేసుకోవాలని అంటున్నారు. యూరియా దొరకకుంటే వ్యవసాయం ముందుకు పోదు. మాలాంటి వారి పరిస్థితి ఏంటి. మునిపటి లెక్క ది వెళ్లి యూరియ ఎరువులు దొరికేట్లు చేసి నాలాంటి రైతులను ఆదుకొండి సారు.

ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాలపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు

హైదరాబాద్: జేఎన్‌టీయూ, ఓయూ పరిధుల్లోని అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల్లో విద్యా ప్రమాణాల తీరు ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాలపై విజిలెన్స్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రతి కళాశాల విస్తీర్ణం, తరగతి గదుల పొడవు, వెడల్పులను లెక్కపెడుతున్నారు. బోధనా ప్రమాణాల తీరును బేరీజు వేసేందుకు జేఎన్‌టీయూలోని ఆచార్యుల సహకారం తీసుకుంటున్నారు. వారిని వెంటబెట్టుకుని తీసుకెళ్తున్నారు.ఆ రెండూ విశ్వవిద్యాలయాలే కాకుండా హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలకు అధికారులు వెళ్లి ఎంపిక చేసుకున్న అంశాలపై యాజమాన్య ప్రతినిధులను లిఖితపూర్వక వివరాలను కోరుతున్నారు. విద్యార్థులు, ప్రొఫెసర్ల నిష్పత్తికి అనుగుణంగా అసిస్టెంట్ ప్రొపెసర్లు ఉన్నారా లేదా అన్న అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలిస్తున్నారు. జేఎన్‌టీయూ, ఉస్మానియా



వర్సిటీల అనుబంధ గుర్తింపు అఖిల భారత సాంకేతిక విద్యామండలి అనుమతులతో ప్రవేశపెట్టిన కోర్సుల వివరాలను తీసుకుంటున్నారు. వీరి తనిఖీల్లో రంగారెడ్డి జిల్లాలో 12, మేడ్చల్ జిల్లాలో 9 ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో లోపాలున్నాయని అధికారులు ప్రాథమిక సమాచారాన్ని సేకరించారు.ఫీజు ఖాతాల్లో జమ చేస్తున్నారా లేదాఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హులైన విద్యార్థుల వివరాలను విజిలెన్స్ అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఇంజినీరింగ్ కళాశాలలకు హాజరవుతున్న వివరాల రికార్డులను వారు తీసుకున్నారు. 3 ఏళ్ల క్రితం నుంచి ఇప్పటి వరకూ బీటెక్? పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బు వారి అకౌంట్లో జమచేస్తున్నారా? లేదా? అన్న అంశాలను పరిశీలిస్తున్నారు. ఎందుకంటే ఇంజినీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులకు కొన్ని కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్‌మెంట్? బకాయిలను వారి నుంచి వసూలు చేసుకుని సర్టిఫికెట్లు ఇచ్చారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు విడుదల చేశాక వాటిని విద్యార్థుల అకౌంట్లో జమచేయాలి.కి విస్తీర్ణం సక్రమంగా ఉందా? లేదా? అని తెలుసుకునేందుకు టేప్‌లతో లెక్కలు తీసుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లాల్లోని 2 ఇంజినీరింగ్ కళాశాల్లో సివిల్ ఇంజినీరింగ్ తరగతి గదులు ఇరుకుగా ఉన్నాయని అధికారులు గుర్తించారు. యూనివర్సిటీలో సెప్టెంబర్? 19న అధికారులు తనిఖీలు జరిపారు. ఈ తనిఖీల్లో విద్యార్థుల వాస్తవ సంఖ్య, కళాశాల రికార్డులు, ప్రవేశాల వివరాలు, స్కాలర్‌షిప్‌లకు సంబంధించిన డేటా అధికారులు పరిశీలించినట్లు సమాచారం.

చర్లపల్లి జైలులో ప్రణయ్ కేసు దోషికి గుండెపోటు.. గాంధీ ఆస్పత్రిలో కన్నుమూత

హైదరాబాద్ :తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన ప్రణయ్ పరువు హత్య కేసులో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న దోషి అబ్దుల్ బారి (50) గురువారం మృతి చెందాడు. హైదరాబాద్ లోని చర్లపల్లి కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న అతడికి మధ్యాహ్నం 3 గంటల సమయంలో గుండెపోటు రావడంతో జైలు సిబ్బంది వెంటనే సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బారి మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు.2018 సెప్టెంబర్ 14న నల్గొండ జిల్లా మిర్యాలగూడలో పెరుమాళ్ల ప్రణయ్ కుమార్‌ని అత్యంత కిరాతకంగా హత్య చేసిన ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. తన కుమార్తె అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్షతో ఆమె తండ్రి, వ్యాపారవేత్త మారుతీరావు సుమారు రూ. కోటి సుపారీ ఇచ్చి ఈ హత్య చేయించినట్లు అభియోగాలు నమోదయ్యాయి. గర్భిణిగా ఉన్న భార్య అమృత కళ్లెదుటే జరిగిన ఈ దారుణ దాడికి సంబంది,ంచిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి.ఈ కేసులో



ప్రధాన నిందితుడైన మారుతీరావు 2020 మార్చిలో బెయిల్‌పై ఉన్న సమయంలో ఆత్మహత్య చేసుకున్నారు. సుదీర్ఘ విచారణ అనంతరం నల్గొండ ఎస్సీ/ఎస్టీ ప్రత్యేక కోర్టు.. హత్యకు పాల్పడిన సుభాష్ కుమార్ శర్మకు మరణశిక్ష విధించగా, కుట్రలో భాగస్వాములైన అస్గర్ అలీ, అబ్దుల్ బారి, మారుతీరావు సోదరుడు శ్రవణ్ కుమార్ సహా పలువురికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ కేసులో నాలుగో నిందితుడైన బారి పేరు గతంలో గుజరాత్ మాజీ హోంమంత్రి హరేన్ పాండ్య హత్య కేసులోనూ వినిపించడం గమనార్హం.

త్వరలో మెల్‌బోర్న్‌కు వస్తా.. ఆస్ట్రేలియా మీట్ అండ్ గ్రీట్ వీడియో కాల్‌లో కేటీఆర్

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియాలో బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది. ఆస్ట్రేలియా పర్యటనకు విచ్చేసిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో బీఆర్ఎస్ ఆస్ట్రేలియా నాయకుడు కాసర్ల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి భారీ స్పందన లభించింది. మెల్‌బోర్న్‌లోని తెలంగాణ, తెలుగు ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు,



అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారాన్ని ప్రజలు గుడ్డిగా నమ్మవద్దని సూచించారు. కాళేశ్వరం సహా గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రాజెక్టులు, కార్యక్రమాలపై వాస్తవాలను తెలుసుకున్న తర్వాతే స్పందించాలని ఆయన కోరారు.బీఆర్ఎస్ ఆస్ట్రేలియా నాయకుడు కాసర్ల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సోషల్ మీడియా, యూట్యూబ్, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే ప్రతీ వార్తను నిజమని నమ్మకుండా ఫ్యాక్ట్ చెకింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. 'ఏది నిజం? ఏది అబద్ధం?' అనే విషయాన్ని ప్రజలు స్వయంగా నిర్ధారించుకోవాలని కోరారు. రాజకీయ అంశాలపై వచ్చే ఫేక్ న్యూస్, నిరాధారమైన ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందే.. భానుప్రకాశ్ రెడ్డి డిమాండ్

ఢిల్లీ, సెప్టెంబర్ 30: 70 ఏళ్లుగా కులాలు, ప్రాంతాలు, మతాల మధ్య చిచ్చుపెట్టిందే కాంగ్రెస్ అంటూ టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు. ఈ రోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్.. కొత్తగా దేవుళ్లలో పేద, ధనిక నిర్వచనం తీసుకొచ్చారని విమర్శించారు. ధనం మీద ధ్యాస ఉండే వారికి అదే కనిపిస్తుందన్నారు. ధనం కోసం పనిచేసేది కాంగ్రెస్ పార్టీ అని.. ధర్మం, దేశం కోసం పరితపించేది బీజేపీ అని వ్యాఖ్యానించారు.
ప్రధాని నరేంద్ర మోదీ ఏ రోజైనా 'హర హర మహాదేవ' అని అన్నాడా అని రేవంత్ అంటున్నారని.. ప్రధాని గెలిచింది సాక్షాత్తు ఈశ్వరుడు ఉన్న ప్రాంతం కాశీ నుంచేనని భానుప్రకాశ్ చెప్పుకొచ్చారు. 'ముఖ్యమంత్రికి మతిభ్రమించిందా' అని ప్రశ్నించారు. సీఎం కుర్చీని కాపాడుకోవడం కోసం సోనియా, రాహుల్ గాంధీ కళ్లలో ఆనందం కోసం రేవంత్ ఇలా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు.



ఉద్దేశపూర్వకంగా హిందూ దేవుళ్లపై విద్వేష ప్రసంగాలు చేస్తున్న సీఎం.. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు భానుప్రకాశ్.
'భగవంతుడు ఉండేదే లోక కళ్యాణం కోసం' అని చెప్పిన భానుప్రకాశ్.. కేరళం, ఢిల్లీలో రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడారని మండిపడ్డారు. నోటికి వచ్చినట్టు మాట్లాడడం మంచిది కాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మాటలు మాట్లాడితే ప్రజలే తరిమికొడతారని హెచ్చరించిన ఆయన.. విద్వేషాలు సృష్టించడం మానుకోవాలని హితవు పలికారు. ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసేది ప్రధాని మోదీ, బీజేపీనే అని స్పష్టం చేశారు. బయటి దేశాలవారు

ఒలింపిక్‌లో మెడల్ సాధించేలా ఏపీ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం



అమరావతి, సెప్టెంబర్ 30 : క్రీడాకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. కెనడాలో జరిగిన కామన్వెల్త్ 75 కిలోల పవర్ లిఫ్టింగ్‌లో ఏపీ ఎక్సైజ్ కానిస్టేబుల్ చంద్రకళ రజత పతకం సాధించిన విషయం తెలిసిందే. (బుధవారం) చంద్రకళను మంత్రి కొల్లు రవీంద్ర సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఒలింపిక్ క్రీడల్లో ఏపీ నుంచి మెడల్స్ సాధించే విధంగా క్రీడాకారులకు సహకారమందిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని యువత సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో రాణించిన వారికి ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తూ తమ ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పుకొచ్చారు. ఏపీ నుంచి ఒలింపిక్ మెడల్ సాధించేలా క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.వైసీపీ నేతలు క్రీడాకారుల జీవితాలతో ఆడుకుంటున్నారు..వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో మాత్రం మెగా డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన వారిని అవహేళన చేస్తున్నారని మంత్రి ధ్వజమెత్తారు. జగన్ సహా వైసీపీ నేతలు క్రీడాకారుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆగ్రహించారు. గంజాయి బ్యాచ్‌తో క్రీడాకారులు, ఉపాధ్యాయులపై దాడులు చేశారని మండిపడ్డారు. జగన్ అరాచకాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.ఏషియన్ గేమ్స్ 2026లో భారత మహిళల కాంపౌండ్ ఆర్చరీ జట్టు స్వర్ణపతకం సాధించిందని ఏపీ శాప్ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. ఫైనల్‌లో చైనాను 238--234తో ఓడించి భారత్ ఘన విజయం సాధించిందని వెల్లడించారు. జట్టులో భాగమైన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖకు ఇది ఏషియన్ గేమ్స్‌లో 4వ స్వర్ణ పతకమని కొనియాడారు. జ్యోతి సురేఖతో పాటు భారత మహిళల కాంపౌండ్ ఆర్చరీ జట్టులో భాగమైన చికితా తనపర్తి, ప్రతికా ప్రదీప్‌కు అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ ఆర్చరీ వేదికపై జ్యోతి సురేఖ తన ప్రతిభతో భారతదేశం, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని ప్రశంసించారు. యువ క్రీడాకారులకు జ్యోతి సురేఖ స్ఫూర్తిదాయకమని శాప్ చైర్మన్ రవి నాయుడు పేర్కొన్నారు.

వైసీపీ హయాంలో స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలు.. విచారణకు జనసేన నేత డిమాండ్



గుంటూరు జిల్లా, సెప్టెంబర్ 30:
వైసీపీ నేతలపై జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం తో మాట్లాడుతూ.. శాప్ కార్యాలయం వద్ద వైసీపీ పెద్దలు రణరంగం చేశారని విమర్శించారు. డీఎస్సీలో 372 పోస్టులను అమ్ముకున్నారంటూ కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉద్యోగాలు పొందిన వారే రోడ్లు మీదకి వచ్చి డీఎస్సీలో అక్రమాలు జరగలేదని చెప్తున్నారని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వంలో సచివాలయ ఉద్యోగాలు కల్పించారని.. అయితే ఆ పార్టీ కోసం పని చేసిన వారికి మాత్రమే అప్పుడు ఉద్యోగాలు ఇచ్చారని గాదె ఆరోపించారు. సచివాలయాల్లో 3677 ఉద్యోగాలు స్పోర్ట్స్ కోటాలో ఇచ్చారని.. ఆ ఉద్యోగాలకు సంబంధించిన సర్టిఫికెట్లు ఎక్కడున్నాయని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వంలో స్పోర్ట్స్ కోటాలో ఇచ్చిన ఉద్యోగాలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని కోరారు. లేదంటే కోర్టు ద్వారా తేల్చుకుంటామని జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు.

బ్యాంకుల సమ్మె ఎఫెక్ట్.. ఏపీలో మారిన పింఛన్ల పంపిణీ షెడ్యూల్



అమరావతి: ఏపీలో అక్టోబర్ నెలకు సంబంధించిన 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ సమయంలో స్వల్ప మార్పు చోటుచేసుకుంది. ప్రతి నెలా 1వ తేదీ ఉదయం ప్రారంభమయ్యే పింఛన్ల పంపిణీ, ఈసారి మాత్రం మధ్యాహ్నం నుంచి మొదలుకానుంది. ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.ఈ నెల చివరి వారంలో బ్యాంకులకు వరుస సెలవులు, సమ్మె ఉండటమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. సెప్టెంబర్ 26న బ్యాంకులకు సెలవు కాగా, 28, 29, 30 తేదీల్లో బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 1వ తేదీ ఉదయం స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు బ్యాంకులకు వెళ్లి పింఛన్లకు అవసరమైన నగదును విత్‌డ్రా చేస్తారు. అనంతరం మధ్యాహ్నం నుంచి లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ డబ్బులను పంపిణీ చేయనున్నారు.అక్టోబర్ నెలకు గాను రాష్ట్రవ్యాప్తంగా 61.80 లక్షల మంది పింఛన్ లబ్ధిదారుల కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ. 2,692 కోట్లను విడుదల చేసింది. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు.ఇదిలా ఉంటే.. జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం (ఎన్ఎస్ఏపీ) కింద కేంద్రం ఇచ్చే నిధులను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పైలట్ ప్రాజెక్టును తొలుత జిల్లా గజపతినగరం మండలంలో ప్రారంభించనున్నా రు. రాష్ట్రంలో మొత్తం 9.34 లక్షల మంది లబ్ధిదారులు ఈ పథకంతో అనుసంధానమై ఉన్నారు

త్వరలో రెండో విడత నామినేటెడ్ పదవుల భర్తీ:




తిరుపతి, సెప్టెంబర్ 30): త్వరలో రెండో విడత నామినేటెడ్ పదవుల భర్తీ ఉంటుందని తెలుగుదేశం పార్టీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. ఏపీలో సీఎం చంద్రబాబు, దేశంలో ప్రధాని మోదీ సుపరిపాలన అందిస్తున్నారని వ్యాఖ్యానించారు. మోదీ సేవా కార్యక్రమాలను తెలియజేస్తూ నాలుగు రాష్ట్రాల్లో బైక్ యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈరోజు (బుధవారం) తిరుపతి అలిపిరి నుంచి సేవా సంకల్ప్ యాత్ర ప్రారంభమైంది. ఈ యాత్రను పల్లా శ్రీనివాసరావు ప్రారంభించారు. మోదీ ప్రజా సేవకు 25 ఏళ్లు పూర్తికావడంతో ఈ యాత్రను చేపట్టారు. 25మంది తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్ నేతలు బైక్ యాత్రలో పాల్గొంటున్నారు. 8రోజుల పాటు ఈ యాత్ర కొనసాగుతుంది. శ్రీవారి ఆశీస్సులను కోరుకుని యాత్ర ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ మీదుగా యాత్ర సాగుతుంది. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు.ప్రజాక్షేత్రంలో వైసీపీకి తగిన రీతిలో బుద్ధి చెబుతాం..కూటమి పార్టీల మధ్య విభేదాలు సృష్టించేందుకు వైసీపీ నేతలు కుట్రలకు పాల్పడుతున్నారని పల్లా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. విదేశాల్లో ఫేక్ ఖాతాలు సృష్టించి తెలుగుదేశం, జనసేన పార్టీల మధ్య చిచ్చు పెట్టేలా వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహించారు. ప్రజాక్షేత్రంలో వైసీపీకి తగిన రీతిలో బుద్ధి చెప్పే దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తులో భాగంగా గెలుపు అవకాశాలు ఉన్న అభ్యర్థులకే మొదటి ప్రాధాన్యం ఉంటుందని మాటిచ్చారు. ఎన్డీఏ కోఆర్డినేషన్ కమిటీ సిఫార్సుల ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ, తుది నిర్ణయం ఉంటుందని వెల్లడించారు.జగన్ హయాంలో చేసిన అప్పులు, అక్రమాలతో ఏపీకి తీవ్ర నష్టంగెలుపే ధ్యేయంగా విస్తృత సర్వేల నిర్వహణ, కూటమి నాయకులందరి ఆమోదంతో ముందుకెళ్లే వ్యూహాన్ని రచిస్తున్నామని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ సముచిత స్థానం, గుర్తింపు ఉంటుందని చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది భవిష్యత్తుకు భద్రత కల్పిస్తూ స్పష్టమైన సర్వీస్ రూల్స్ రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. వైసీపీ పాలనలో కనీస రూల్స్ కూడా లేకుండా చేశారని ధ్వజమెత్తారు. జగన్ హయాంలో చేసిన అప్పులు, అక్రమాలతో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఏషియన్ గేమ్స్‌లో భారత మహిళల ఆర్చరీ జట్టుకు స్వర్ణం.. మంత్రి మండిపల్లి అభినందనలు



అమరావతి, సెప్టెంబర్ 30: ఏషియన్ గేమ్స్-2026లో భారత మహిళల కాంపౌండ్ ఆర్చరీ జట్టు స్వర్ణ పతకం సాధించడంపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఫైనల్‌లో చైనాను 238-234తో ఓడించి స్వర్ణ పతకం సాధించిన భారత మహిళల ఆర్చరీ జట్టుకు అభినందనలు తెలియజేశారు. భారత జట్టు అద్భుత ప్రదర్శన దేశానికి గర్వకారణమని కొనియాడారు. ఏషియన్ గేమ్స్ (2023-26 కలిపి)లో భారత ఆర్చరీ క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖ.. నాలుగు స్వర్ణ పతకాలను సాధించడంపై ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రాష్ట్రానికి చెందిన జ్యోతి సురేఖ అంతర్జాతీయ వేదికపై వరుస విజయాలతో భారత క్రీడా ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్నారని ప్రశంసించారు. జ్యోతి సురేఖతో పాటు భారత మహిళల ఆర్చరీ జట్టు సభ్యులకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తు పోటీల్లోనూ భారత క్రీడాకారులు మరిన్ని పతకాలు సాధించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు.యువ క్రీడాకారులకు జ్యోతి సురేఖ స్ఫూర్తిదాయకం: రవి నాయుడుఏషియన్ గేమ్స్ 2026లో భారత మహిళల కాంపౌండ్ ఆర్చరీ జట్టు స్వర్ణ పతకం సాధించిందని శాప్ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. జట్టులో భాగమైన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖకు ఇది ఏషియన్ గేమ్స్‌లో 4వ స్వర్ణ పతకమన్నారు. జ్యోతి సురేఖతో పాటు భారత మహిళల కాంపౌండ్ ఆర్చరీ జట్టులో భాగమైన చికితా తనప, ప్రతికా ప్రదీప్‌కు అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ ఆర్చరీ వేదికపై జ్యోతి సురేఖ తన ప్రతిభతో భారతదేశం, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. యువ క్రీడాకారులకు జ్యోతి సురేఖ స్ఫూర్తిదాయకమని శాప్ చైర్మన్ రవి నాయుడు పేర్కొన్నారు.

మంగళగిరిలో నకిలీ మద్యం అంటూ ప్రచారం.. ఎక్సైజ్ శాఖ క్లారిటీ



అమరావతి:
మంగళగిరిలో నకిలీ మద్యం విక్రయిస్తున్నారంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ఏపీ ఎక్సైజ్ శాఖ ఖండించింది. వైరల్ అవుతున్న వీడియోలో మద్యం బాటిల్‌ను తప్పుడు పద్ధతిలో స్కాన్ చేయడం వల్లే ఎర్రర్ వచ్చిందని వెల్లడించింది. యాప్ ఇన్‌స్టాల్ చేసుకునే ూ= కోడ్‌ను స్కాన్ చేసి, బాటిల్ నకిలీదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఎక్సైజ్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం బాటిల్ ప్రామాణికతను తెలుసుకోవాలంటే బాటిల్ క్యాప్‌పై ఉండే 'వెరిఫికేషన్ ూ= కోడ్'ను మాత్రమే స్కాన్ చేయాలని సూచించారు.ఇప్పటికే మొబైల్‌లో ఉన్న " యాప్ ద్వారా క్యాప్ లేబుల్‌ను స్కాన్ చేస్తేనే అసలు వివరాలు బయటకు వస్తాయని ఎక్సైజ్ శాఖ అధికారులు స్పష్టీకరించారు. సరైన ప్రక్రియ పాటించకుండా ూ= జశీఎవ చీశీ ళీశీబఅఎ' అని రాగానే నకిలీ మద్యం అనడం నిరాధారమన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న ఇటువంటి వదంతులు నమ్మి ప్రజలు అపోహలకు గురికావద్దని ఎక్సైజ్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

విజయవాడలో పేలుడు పదార్థాల కలకలం.. ఆర్‌టీసీ బస్సులో వెలుగు చూసిన వైనం



విజయవాడ: విజయవాడ (కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో ఓ బస్సులో పేలుడు పదార్థాలు లభ్యమయ్యాయి. నరసారావుపేట నుంచి వచ్చిన ఆర్‌టీసీ బస్సులో ఓ ప్రయాణికుడి అప్రమత్తతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో ఈ విషయం నగరంలో కలకలం రేపడంతో ప్రయాణికులు, స్థానికులు ఆందోళనకు గురయ్యాయి.ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆసిఫ్ అలీ అనే వ్యక్తి నరసారావుపేట నుంచి విజయవాడకు బస్సులో వచ్చాడు. బస్సు దిగిన తరువాత తన బ్యాగుకు బదులు వేరే బ్యాగును తీసుకున్నాడు. తర్వాత ఆ బ్యాగును తెరిచిచూడగా అందులో పేలుడు పదార్థాలు కనిపించాయి. షాక్‌కు గురైన అతడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు.రంగంలోకి దిగిన కృష్ణలంక పోలీసులు బ్యాగును స్వాధీనం చేసుకుని పరిశీలించారు. బ్యాగులో 50 డిటోనేటర్లు, 46 జిలెటిన్ స్టిక్స్‌లు ఉన్నట్లు గుర్తించారు. బాంబ్, డాగ్ స్క్వాడ్లను రప్పించి బస్సుతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలను తనిఖీ చేశారు. కృష్ణలంక ఎస్సై గిరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ పేలుడు పదార్థాలను ఎవరు తీసుకొచ్చారు, ఎక్కడికి తరలిస్తున్నారనే విషయాలపై దర్యాప్తు చేస్తున్నారు. సీసీ ఫుటేజీలు, ప్రయాణికుల వివరాలను పరిశీలిస్తున్నారు. నగరంలో భద్రతను పెంచారు.

మరో వివాదంలో కొలికపూడి శ్రీనివాసరావు.. పల్లాకు బాలకోటయ్య ఫిర్యాదు



అమరావతి, సెప్టెంబర్ 30: టీచర్‌పై కర్రతో దాడి చేశారని కొలికపూడిపై ఫిర్యాదు క్రమశిక్షణ చర్యకు డిమాండ్ చేసిన బాలకోటయ్య ఇప్పటికే పలు వివాదాల్లో చిక్కుకున్న కొలికపూడి ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. ఒక పీఈటీ టీచర్‌ను ఇంటికి పిలిపించి, దుర్భాషలాడటమే కాకుండా కర్రతో దాడి చేశారంటూ ఆయనపై ఫిర్యాదు అందింది. ఈ మేరకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య... టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, విస్సన్నపేట మండలం నరసాపురం జెడ్పీహెచ్ స్కూల్‌లో పీఈటీగా పనిచేస్తున్న మేరుగు రమేశ్‌ను సెప్టెంబర్ 25న సాయంత్రం 6.30 గంటలకు డిప్యూటీ డీఈవో ద్వారా ఎమ్మెల్యే తన నివాసానికి పిలిపించుకున్నారు. అదే సమయంలో పాఠశాల హెడ్మిస్ట్రెస్ శోభలతను కూడా పిలిపించి దుర్భాషలాడినట్టు ఫిర్యాదులో తెలిపారు. అనంతరం టీచర్ రమేశ్‌పై కర్రతో దాడి చేశారని ఆరోపించారు.పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా తనను ఆహ్వానించకుండా, స్థానిక టీడీపీ నేత గోబేటి సుబ్రహ్మణ్యంను పిలవడమే ఎమ్మెల్యే ఆగ్రహానికి కారణమని బాలకోటయ్య తన లేఖలో పేర్కొన్నారు. ఈ ఘటనతో బాధితులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారని, ఎమ్మెల్యేపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు భయపడుతున్నారని తెలిపారు. అందువల్ల పార్టీపరంగా సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఇదిలా ఉండగా, ఈ ఘటనపై ఎమ్మెల్యే కొలికపూడి వాదన మరోలా ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నప్పటికీ, ఆయన నుంచి అధికారికంగా ఎలాంటి స్పందన రాలేదు. ఎమ్మెల్యే ప్రవర్తనపై గతంలోనూ ఫిర్యాదులు వచ్చిన విషయాన్ని కూడా ఈ లేఖలో ప్రస్తావించినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై టీడీపీ అధిష్ఠానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

జనరల్ న్యూస్

చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైన సంజూ



క్రీడా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 2026 ఆసియా క్రీడల పోరాటానికి భారత జట్టు రెడీగా ఉంది. ఈ టోర్నమెంట్‌లో సెప్టెంబర్ 28న జరిగే క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో అఫ్గానిస్తాన్‌తో భారత్ తలపడనుంది. పురుషుల క్రికెట్ విభాగంలో పది దేశాలు బంగారు పతకం కోసం పోటీపడుతుండగా, టీమిండియా నేరుగా క్వార్టర్స్‌లోకి ప్రవేశించింది. ఈ కీలక మ్యాచ్‌లో క్రికెట్ లవర్స్ కేరళ స్టార్ ఆటగాడు సంజూ శాంసన్? ప్రదర్శన కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారు.ఓపెనర్‌గా బరిలోకి దిగనున్న సంజూమొదటి మ్యాచ్‌లో భారత జట్టు తరఫున సంజూ ?శాంసన్ ఇన్నింగ్స్ ఆరంభించడానికి ఓపెనర్‌గా క్రీజులోకి దిగడం ఖాయమైంది. ఆసియా క్రీడల్లో సంచలన బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తాడని అభిమానులు గట్టిగా నమ్ముతున్నారు. గతంలో అఫ్గానిస్తాన్‌తో జరిగిన టీ-20 సిరీస్‌లో సంజూ అద్భుతమైన ఫామ్ కనబరిచాడు. వరుసగా రెండు హాఫ్ సెంచరీలు బాది తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు. ఆసియా క్రీడలకు ముందు జరిగిన సన్నాహక మ్యాచ్‌ల్లోనూ రాణించి మంచి ఊపు మీదున్నాడు.చరిత్ర సృష్టించే అరుదైన అవకాశంఈ మ్యాచ్‌లో సంజూ మరో అరుదైన రికార్డును తన పేరు మీద లిఖించుకోవడానికి అడుగు దూరంలో నిలిచాడు. మ్యాచ్‌లో కేవలం ఆరు సిక్సర్లు బాదితే చాలు, భారత్ తరఫున అంతర్జాతీయ టీ-20ల్లో 100 సిక్సర్ల మైలురాయిని అందుకుంటాడు. ఈ ఘనత సాధించిన ఆరో భారతీయ క్రికెటర్‌గా చరిత్రపుటల్లో నిలుస్తాడు. ఇప్పటికే రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, విరాట్ కోహ్లీ, అభిషేక్ శర్మ వంటి దిగ్గజాలు ఈ జాబితాలో ఉండగా, ఇప్పుడు ఆ సరసన చేరే అద్భుత అవకాశం మన సంజూ ? ముందుంది.

పసిడి ప్రియులకు షాక్.. మళ్లీ ఆకాశాన్ని తాకుతున్న ధరలు..!



. ధరలు ఒక్కసారిగా పతనం
గోల్డ్ ప్రియులకు ఊరట కలిగింది. ధరలు మరోసారి డౌన్ అవుతున్నాయి. గత మూడు వారాలుగా పసిడి దిగొస్తోంది. పెళ్లిళ్ల సీజన్ కావడం, త్వరలో వినాయక చవితి, దసరా పండగలు రానున్న క్రమంలో గోల్డ్ రేట్లు పతనమవుతుండటం కొనుగోలు చేయాలనుకునేవారికి ఉపశమనం కల్గిస్తోంది. డాలర్ విలువ బలపడటం, అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి, ద్రవ్యోల్బణం భయాల క్రమంలో ధరలు క్రాష్ అవుతున్నాయి. అయితే ఈ ధరల పతనం అనేది ఎన్ని రోజులు ఉంటుందని ఎవరూ అంచనా వేయలేమని మార్కెట్ అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల అంచనాలపై స్పష్టత రావడం లేదు. దీంతో బంగారం ధరల్లో ఎప్పుడైనా మార్పులు జరగొచ్చని అనలిస్టులు చెబుతున్నారు. అంతర్జాతీయంగా బంగారం ధరలు క్రాష్ అవ్వడంతో.. దేశీయంగా కూడా కుప్పవిశ్లేషిస్తున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల అంచనాలపై కూలాయి. సెప్టెంబర్ 10వ తేదీన దేశంలోని వివిధ ప్రధాన నగరాల్లో ధరలు ఎలా ఉన్నాయనేది ఇప్పుడు చూద్దాం.బంగారం ధరలు ఇవే..
-దేశీయ బులియన్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,54,300 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,41,440గా ఉంది.-హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన మేలిమి బంగారం ధర రూ.1,54,300గా ఉండగా.. 22 క్యారెట్లు చూస్తే రూ.1,41,440 వద్ద ట్రేడవుతోంది.-చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,54,300, 22 క్యారెట్ల రేటు రూ.1,41,440గా కొనసాగుతోంది.-దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,54,450 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,41,590గా ఉంది-బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ.రూ.1,54,300 వద్ద కొనసాగుతుడగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,41,440 పలుకుతున్నాయి.వెండి రేట్లు ఇవే..వెండి ధరలు కూడా పతనమయ్యాయి. గత కొద్ది రోజులుగా స్థిరంగా కొనసాగుతున్న ధరలు.. గురువారం స్వల్పంగా తగ్గుముఖం పట్టావిశ్లేషిస్తున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల అంచనాలపై యి. బెంగళూరులో కేజీ వెండి ధర రూ.2,49,900 వద్ద కొనసాగుతోండగా.. నిన్న రూ.2.50 లక్షలుగా ఉంది.-హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.2,54,900 వద్ద ఉండగా.. నిన్న రూ.2.55 లక్షలు పలికాయి-చెన్నైలో కిలో సిల్వర్ ధర రూ.2,54,900 వద్ద ట్రేడవుతోంది.-ఢిల్లీలో కేజీ వెండి రూ.2,49,900గా ప్రస్తుతం ఉండగా.. బుధవారం రూ.2.50 లక్షల వద్ద స్థిరపడింది

వర్షాన్ని సైతం తట్టుకొని పరుగు.. ఆసియా క్రీడల్లో భారత్‌కు మరో బంగారు పతకం



జపాన్ వేదికగా కొనసాగుతున్న ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు సంచలన ప్రదర్శనతో దూసుకుపోతున్నారు. తాజాగా జరిగిన మహిళల 4ఐ400 మీటర్ల రిలే రేస్ ఈవెంట్‌లో భారత జట్టు బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ క్రీడల్లో భారత్‌కు ఇది 6వ స్వర్ణ పతకం కావడం విశేషం. పరుగు పందెంలో మొదటి నుంచి చివరి వరకు అద్భుతమైన ఆధిపత్యం ప్రదర్శించిన మన క్రీడాకారిణులు, దేశానికి మరొక మరపురాని విజయాన్ని అందించారు. భారత క్రీడా ప్రపంచం ప్రస్తుతం ఈ ఘనతపై ప్రశంసల వర్షం కురిపిస్తోంది.ఈ ఘన విజయంలో భారత రిలే బృందానికి చెందిన కిరణ్, మచేత్తిరా పూవమ్మ, ప్రాచి, విత్య రామ్‌రాజ్ అత్యంత కీలక పాత్ర పోషించారు. ట్రాక్‌పై రేస్ ప్రారంభమైనప్పటి నుంచీ ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా వీరు పరుగెత్తారు. భారత జట్టు సరిగ్గా 3:29.69 నిమిషాల వ్యవధిలో రేసును పూర్తి చేసి మొదటి స్థానంలో నిలిచింది. ఈ జట్టులోని విత్య రామ్‌రాజ్‌కు ఈ టోర్నీలో ఇది రెండో పతకం కావడం గమనార్హం. అంతకుముందు ఆమె 400 మీటర్ల హర్డిల్స్‌లో కాంస్య పతకం గెలుచుకున్నారు.ఫైనల్ రేస్ సమయంలో మైదానంలో భారీ వర్షం కురుస్తున్నప్పటికీ భారత అథ్లెట్లు ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. తడిసిన ట్రాక్‌పై పరుగెత్తడం కష్టమైనప్పటికీ, మన క్రీడాకారిణులు సమయోచితంగా స్పందించి విజయం సాధించారు. బలమైన బ్రెహ్రెయిన్ జట్టు 3:30.21 నిమిషాల్లో రేసును పూర్తి చేసి రజత పతకానికే పరిమితమైంది. భారత్ కంటే కేవలం 0.52 సెకన్ల తేడాతో బ్రెహ్రెయిన్ రెండో స్థానానికి పడిపోయింది. ఇక ఆతిథ్య చైనా జట్టు 3:31.02 నిమిషాల సమయంతో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించింది.ఈ ఆసియా క్రీడల్లో ఇప్పటివరకు భారత్ క్రికెట్, కబడ్డీ, షూటింగ్ వంటి విభాగాలోనే స్వర్ణ పతకాలు గెలుచుకుంది. ఈ విజయం ట్రాక్ అండ్ ఫీల్డ్ (అథ్లెటిక్స్) విభాగంలో భారత్‌కు లభించిన

SBI కస్టమర్లకు షాక్.. అక్టోబర్ 1 నుంచి కొత్త విత్‌డ్రా రూల్స్!



అక్టోబర్ 15వ తేదీ నుండి ఖ్రూ× పై ఛార్జీలు అమలులోకి రానున్నాయి. దానికి ముందే దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఖాదీ×) అక్టోబర్ 1, 2026 నుండి అమలులోకి వచ్చేలా తన కొంతమంది కస్టమర్ల కోసం నగదు ఉపసంహరణ నిబంధనలను మార్చింది. కొత్త నిబంధనల ప్రకారం.. నిర్దేశించిన ఉచిత పరిమితికి మించి నగదు ఉపసంహరించుకుంటే కస్టమర్లు ఇకపై అదనపు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అందువల్ల మీకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఖాదీ×)లో ఖాతా ఉండి, మీరు తరచుగా ూవీలు లేదా ఇతర మార్గాల ద్వారా నగదు ఉపసంహరించుకుంటున్నట్లయితే, డబ్బు విత్‌డ్రా చేసే ముందు కొత్త నిబంధనలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.ఈ మార్పు ఎస్‌బీఐ ఖాతాదారులందరికీ వర్తించదు. ఈ నియమం ప్రత్యేకంగా బ్రాంచుల ద్వారా తెరిచిన బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ (దీాదీణ) ఖాతాలు ఉన్న కస్టమర్లకు వర్తిస్తుంది. అక్టోబర్ 1వ తేదీ నుండి ఏమేమి మారబోతున్నాయో, నగదు ఉపసంహరణపై విధించే ఛార్జీల గురించి తెలుసుకుందాం.నెలలో ఎన్ని సార్లు ఉచితంగా నగదు ఉపసంహరణ లభిస్తుంది?
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన అధికారిక ప్లాట్‌ఫారమ్ 'శ'లో ఒక పోస్ట్‌లో ఖాదీ× దీాదీణ ఖాతాదారులకు ప్రతి నెలా పరిమిత సంఖ్యలో ఉచిత నగదు ఉపసంహరణలకు అనుమతి ఉందని పేర్కొంది. అయితే, అక్టోబర్ 1వ తేదీ తర్వాత నెలకు నాలుగు నగదు ఉపసంహరణల వరకు ఉచితంగానే ఉంటాయి. అంటే, నాలుగు సార్లు నగదు ఉపసంహరించుకోవడానికి అదనపు ఛార్జీ ఉండదు. అయితే, మీరు నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ నగదు ఉపసంహరించుకుంటే, అదనపు లావాదేవీ ఛార్జీలు విధించవచ్చు.4 సార్లు వరకు ఉచితంగా నగదు విత్‌డ్రా4 లావాదేవీల తర్వాత ప్రతి అదనపు నగదు ఉపసంహరణకు రూ. 15 ఛార్జీ విధించవచ్చు.
దీనితో పాటు వర్తించే జీఎస్టీని కూడా చెల్లించాల్సి ఉంటుంది.సులభంగా చెప్పాలంటే, మీరు మీ ఖాతా నుండి నెలకు నాలుగు సార్లు ఉచితంగా నగదు తీసుకోవచ్చు. కానీ ఈ పరిమితికి మించి డబ్బు విత్‌డ్రా చేస్తే మీ జేబుపై అదనపు భారం పడుతుంది.డిజిటల్ లావాదేవీలపై ఛార్జీ ఉంటుందా?ఎస్‌బిఐ బ్యాంక్ ప్రకారం, ఈ మార్పు డిజిటల్ లావాదేవీలపై ప్రభావం చూపదు. అంటే వినియోగదారులు మునుపటిలాగే ఉచిత డిజిటల్ చెల్లింపులు కొనసాగించవచ్చు. అలాగే

చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైన రో-కో జోడీ..




భారత క్రికెట్ జట్టు శుభమన్ గిల్ కెప్టెన్సీలో వెస్టిండీస్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడేందుకు సిద్ధమైంది. ఇరు జట్ల మధ్య సెప్టెంబర్ 27 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ వన్డే సిరీస్ భారత జట్టుకు మాత్రమే కాకుండా, స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలకు ఎంతో ప్రత్యేకమైనదిగా నిలవనుంది. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు అరుదైన మైలురాళ్లను అధిగమించేందుకు కేవలం అతి కొద్ది దూరంలో నిలిచారు. దీంతో ఈ సిరీస్‌పై ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులలో భారీ అంచనాలు నెలకొన్నాయి.విరాట్ కోహ్లీ అరుదైన రికార్డుటీమిండియా రన్ మెషిన్ విరాట్ కోహ్లీ వన్డే క్రికెట్‌లో మరో చారిత్రాత్మక మైలురాయికి అడుగు దూరంలో నిలిచాడు. ఇప్పటివరకు 314 వన్డే మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ 14,941 పరుగులు సాధించాడు. వన్డేల్లో 15,000 పరుగుల మార్క్‌ను చేరుకోవడానికి ఆయనకు కేవలం 59 పరుగులు మాత్రమే అవసరం. ఈ సిరీస్‌లో భాగంగా వెస్టిండీస్‌తో జరిగే తొలి మ్యాచ్‌లోనే కోహ్లీ ఈ ఫీట్‌ను సాధిస్తే, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో ప్రపంచ బ్యాటర్‌గా చరిత్ర సృష్టిస్తాడు.12 వేల పరుగుల రికార్డుమరోవైపు భారతీయ డాషింగ్ ఓపెనర్, కెప్టెన్ రోహిత్ శర్మ కూడా మరో అద్భుతమైన రికార్డుకు చేరువయ్యాడు. ఇప్పటివరకు 288 వన్డే మ్యాచ్‌లు ఆడిన రోహిత్ 11,895 పరుగులు పూర్తి చేశాడు. వన్డే క్రికెట్‌లో 12,000 పరుగుల క్లబ్‌లో చేరడానికి ఆయనకు మరో 105 పరుగులు కావాలి. ఇప్పటివరకు ప్రపంచ క్రికెట్ చరిత్రలో కేవలం ఆరుగురు బ్యాటర్లు మాత్రమే 12 వేలకు పైగా వన్డే పరుగులు సాధించారు. ఇప్పుడు రోహిత్ శర్మ కూడా ఆ జాబితాలో చేరేందుకు సిద్ధమవుతుండటం భారత క్రికెట్ అభిమానులకు ఎంతో ఆనందాన్ని ఇస్తోంది.చారిత్రాత్మక సిరీస్‌గా భారత్ -- వెస్టిండీస్ సమరంసెప్టెంబర్ 27 నుంచి ప్రారంభం కానున్న ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తమ అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూ ఈ రికార్డులను మొదటి మ్యాచ్‌లోనే సాధిస్తే, ఈ సిరీస్ భారత క్రికెట్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. యువ ఆటగాళ్లతో కూడిన జట్టుకు ఈ సీనియర్ ఆటగాళ్ల అనుభవం ఎంతో ఉపయోగపడనుంది. విండీస్ గడ్డపై లేదా స్వదేశంలో జరిగే ఈ మ్యాచ్‌లలో రో-కో జోడీ ఏ విధంగా రాణిస్తుందనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసేవారికి బిగ్ అలర్ట్.. వచ్చేఏడాది నుంచి కొత్త రూల్స్..!



ఆన్‌లైన్ షాపింగ్ చేసేవారి సంఖ్య పెరిగిపోతుంటుంది. ఇప్పుడు పండల సీజన్ల నేపథ్యంలో ఆన్‌లైన్ ప్లాట్ ఫామ్‌లలో భారీ ఆఫర్లు ఉంటాయి. అయితే ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తుంటారు. ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు అందులో మీ పేరు, ఫోన్ నంబర్, డెలివరీ చిరునామా, లాగిన్ వివరాలు, చెల్లింపు సమాచారం ఉండవచ్చు.జనవరి 2027 నుండి అమల్లోకి రానున్న భారతదేశపు కొత్త వినియోగదారుల రక్షణ (ఇ-కామర్స్) (సవరణ) నిబంధనలు, 2026, ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లను మరింత పారదర్శకంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ నిబంధనలు ధరల నిర్ణయం, విక్రేత వెల్లడింపులు, సెర్చ్ ర్యాంకింగ్‌లు, ప్రకటనలు, డార్క్ ప్యాటర్న్‌లు, వినియోగదారుల డేటా, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలలో అవసరాలను కఠినతరం చేస్తాయి.పండుగ సీజన్ అయినా లేదా ఏదైనా సాధారణ రోజు అయినా, ఆన్‌లైన్ షాపింగ్ సైట్లలో కనిపించే "బంపర్ సేల్స్" "భారీ డిస్కౌంట్లు" వంటి ట్యాగ్‌లు తరచుగా మనల్ని ఆకర్షిస్తాయి. కానీ చాలాసార్లు, ఈ ఆఫర్లు కేవలం కంటికి కనిపించే మాయగానే మిగిలిపోతాయి. ఇప్పుడు, ఇ-కామర్స్ కంపెనీల ఈ మోసాన్ని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. వినియోగదారుల వ్యవహారాల శాఖ "వినియోగదారుల రక్షణ (ఇ-కామర్స్) (సవరణ) నిబంధనలు, 2026ను జారీ చేసింది. ఇవి జనవరి 1, 2027 నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తాయి. డిజిటల్ మోసాల నుండి వినియోగదారులను రక్షించడం ద్వారా స్వచ్ఛమైన మరియు పారదర్శకమైన ఇ-కామర్స్ వ్యవస్థను సృష్టించడమే ఈ కొత్త నిబంధనల యొక్క ప్రధాన ఉద్దేశ్యం.2025 సంవత్సరపు గణాంకాలను పరిశీలిస్తే, జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్ (చీజఽ)లో మొత్తం 17.71 లక్షల ఫిర్యాదులు నమోదయ్యాయి. వాటిలో 29 శాతం (సుమారు 5.11 లక్షలు) కేవలం ఈ-కామర్స్ రంగం నుంచే వచ్చాయి. పెరుగుతున్న వినియోగదారుల ఆందోళనలకు ప్రతిస్పందనగా, అన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు చీజఽ వ్యవస్థతో అనుసంధానం కావడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఇది వినియోగదారుల సమస్యల వేగవంతమైన పరిష్కారానికి దోహదపడుతుంది.

మరో జాక్‌పాట్ కొట్టేసిన మీనాక్షి చౌదరి.



తెలుగు సినీ పరిశ్రమలో వరుస విజయాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ కథానాయిక మీనాక్షి చౌదరి ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీ హీరోయిన్‌గా రాణిస్తుంది. మోడలింగ్ రంగం నుంచి సినిమాల్లోకి అడుగుపెట్టిన ఈ హర్యానా భామ.. తక్కువ సమయంలోనే స్టార్ హీరోల సరసన నటించే స్థాయికి ఎదిగింది. అందంతో పాటు నటనతోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వరుస అవకాశాలను అందుకుంటోంది. మీనాక్షి చౌదరి సినీ ప్రయాణం 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' సినిమాతో ప్రారంభమైంది.అయితే అడివి శేష్ ప్రధాన పాత్రలో నటించిన 'హిట్: ది సెకండ్ కేస్' మూవీ ఆమె కెరీర్‌లో కీలక మలుపుగా నిలిచింది. ఈ సినిమా తర్వాత మీనాక్షికి టాలీవుడ్‌లో వరుస అవకాశాలు రావడం మొదలైంది. పెద్ద హీరోల సినిమాల్లో నటిస్తూ దూసుకుపోతుంది. రీసెంట్ గా మీనాక్షి నటించిన సినిమాల్లో కొన్ని మంచి విజయాలను అందుకోవడంతో ఆమెకు ఇండస్ట్రీలో డిమాండ్ మరింత పెరిగింది. ముఖ్యంగా 'గుంటూరు కారం', 'సంక్రాంతికి వస్తున్నాం', 'లక్కీ భాస్కర్' వంటి చిత్రాలు ఆమె కెరీర్‌కు మరింత బలాన్ని ఇచ్చాయి.అయితే అడివి శేష్ ప్రధాన పాత్రలో నటించిన 'హిట్: ది సెకండ్ కేస్' మూవీ ఆమె కెరీర్‌లో కీలక మలుపుగా నిలిచింది. ఈ సినిమా తర్వాత మీనాక్షికి టాలీవుడ్‌లో వరుస అవకాశాలు రావడం మొదలైంది. పెద్ద హీరోల సినిమాల్లో నటిస్తూ దూసుకుపోతుంది. రీసెంట్ గా మీనాక్షి నటించిన సినిమాల్లో కొన్ని మంచి విజయాలను అందుకోవడంతో ఆమెకు ఇండస్ట్రీలో డిమాండ్ మరింత పెరిగింది. ముఖ్యంగా 'గుంటూరు కారం', 'సంక్రాంతికి వస్తున్నాం', 'లక్కీ భాస్కర్' వంటి చిత్రాలు ఆమె కెరీర్‌కు మరింత బలాన్ని ఇచ్చాయి.సంక్రాంతి సీజన్‌లో వచ్చిన సినిమాలతో ప్రేక్షకులకు దగ్గరైన మీనాక్షి.. వరుస విజయాలు అందుకుంటున్న హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం మీనాక్షి చేతిలో మరికొన్ని ఆసక్తికరమైన ప్రాజెక్టులు ఉన్నాయి. నాగచైతన్య హీరోగా తెరకెక్కుతున్న 'వృషకర్మ' చిత్రంలో ఆమె కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా పైన కూడా మంచి అంచనాలు ఉన్నాయి. ఇదే సమయంలో మరో క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వార్త ఇప్పుడు టాలీవుడ్‌లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.సంక్రాంతి సీజన్‌లో వచ్చిన సినిమాలతో ప్రేక్షకులకు దగ్గరైన మీనాక్షి.. వరుస విజయాలు అందుకుంటున్న హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం

ఓటీటీషోకు హోస్ట్‌గా చిరంజీవి భారీ రెమ్యునరేషన్!



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం ఫుల్ జోష్ లో ఉన్నారు. మన శంకరవరప్రసాద్ గారు ఇండస్ట్రీ హిట్ గా నిలవడంతో వరుసగా సినిమాఉల చేస్తున్నారాయన. ప్రస్తుతం చిరంజీవి బాబీ కొల్లి తో కాకా, వశిష్టతో విశ్వంభర, శ్రీకాంత్ ఓదెలతో సినిమాలు చేయనున్నాడు. అయితే ఇంత బిజీ షెడ్యూల్ లోనూ చిరంజీవి ఓ టాక్ షో చేయనున్నాడని తెగ ప్రచారం జరుగుతోంది. ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ ఈ సెలబ్రిటీ టాక్ షోను ప్లాన్ చేస్తోందని, ఇందుకు మెగాస్టార్ ను హోస్ట్ గా వ్యవహరించనున్నారని సమాచారం. తెలుగుతో పాటు ఇతర భాషలకు చెందిన ప్రముఖులు చిరంజీవి టాక్ షోకు రానున్నారని, ఇప్పటికే ఈ షో కోసం రోడ్ మ్యాప్ పూర్తయ్యిందని టాక్. ఇందుకు సంబంధించి నెట్‌ఫ్లిక్స్ ప్రతినిధులు ఆల్రెడీ చిరంజీవి టీమ్‌తో సంప్రదించారని, అతి త్వరలోనే ఈ టాక్ షో గురించి అధికారికంగా అనౌన్స్ మెంట్ చేయనున్నారని సమాచారం. ఇదిలా ఉంటే సుమారు 47 ఏళ్ల సినిమా కెరీర్ లో చిరంజీవి పెద్దగా టాక్ షోలు చేయలేదు. కొన్నేళ్ల క్రితం 'మీలో ఎవరు కోటీశ్వరుడు' అనే క్విజ్ రియాలిటీ షోకు మాత్రమే హోస్ట్ గా వ్యవహరించారు. తనదైన స్క్రీన్ ప్రజెన్స్, హోస్టింగ్ తో షోను రక్తి కట్టించారు. దీని తర్వాత ఇప్పుడు మరో టాక్ షోకు మెగాస్టార్ రెడీ అవుతున్నారని సమాచారం.ఇదిలా ఉంటే ఈ సెలబ్రిటీ టాక్ షో కోసం చిరంజీవికి 200 కోట్ల రూపాయల భారీ పారితోషికాన్ని నెట్‌ఫ్లిక్స్ ఆఫర్ చేసిందట. ఓటీటీ హిస్టరీలో ఓ టాక్ షో కోసం ఇంత భారీ అమౌంట్ ఆఫర్ చేయడం ఇదే తొలిసారి అని చెప్పవచ్చు. ఇందులో నిజమెంతుందో తెలియదు కానీ ప్రస్తుతం ఈ వార్త సినిమా సర్కిళ్లలో హాట్ టాపిక్ గా మారింది. ఒక వేళ ఇదే నిజమైతే ఓటీటీ హిస్టరీలోనే అత్యధిక రెమ్యునరేషన్ అందుకున్న హీరోగా చిరంజీవి మరో ఘనతను అందుకుంటారు. కాగా నెట్‌ఫ్లిక్స్ కోసం రూపొందనున్న చిరంజీవి టాక్ షోకి సంబంధించిన చర్చలు, ఒప్పంద వ్యవహారాలను చిరంజీవి పెద్ద కుమార్తె సుష్మిత కొణిదెల దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని సమాచారం. త్వరలోనే ఈ టాక్ షోకు సంబంధించి మరిన్ని అప్డేట్స్ రానున్నాయని టాక్.

'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' చిత్రం గొప్ప విజయాన్ని సాధించాలి



ఎస్.ఎస్. రాజమౌళి సమర్పణలో ఫహద్ ఫాజిల్ హీరోగా నటించిన ఫాంటసీ ఎంటర్‌టైనర్ 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్ '. ఆర్కా మీడియా వర్క్స్, షోయింగ్ బిజినెస్ బ్యానర్ల మీద శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని, ఎస్ఎస్ కార్తికేయ నిర్మించిన ఈ చిత్రానికి శశాంక్ ఏలేటి దర్శకుడు. అక్టోబర్ 2న మూవీ రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.ఈ వేడుకకు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో. హీరో ఫహద్ ఫాజిల్ మాట్లాడుతూ "ఇంత అభిమానం ఎప్పుడూ చూడలేదు. ఈ సినిమా నాకు చాలా స్పెషల్. 90 శాతం లైవ్ లొకేషన్స్ లో షూట్ చేశాం. చాలా మంచి ఫీల్ కలిగింది. ఈ సినిమా షూటింగ్ లో దర్శక నిర్మాతలు, సినిమా యూనిట్ అంతా ఎంతో సపోర్ట్ చేశారు. నిజంగా బాగా ఎంజాయ్ చేస్తూ పని చేశాం. ఈ సినిమా మొదలైనప్పుడే మీ సపోర్ట్ మాకు దొరికింది. మీరు ఈ ఈవెంట్ కి రావడం చాలా ఆనందంగా ఉంది. అక్టోబర్ 2 న మా సినిమా చూడండి" అన్నారు. చైల్డ్ ఆర్టిస్ట్ సారా మాట్లాడుతూ.. "ఈ సినిమా ఛాన్స్ ఇచ్చిన దర్శక నిర్మాతలకు చాలా థాంక్స్. ఫాఫా తో పని చేయడం చాలా హ్యాపీగా అనిపించింది. అక్టోబర్ 2న అందరూ ఈ సినిమా చూడండి..జై ఎన్టీఆర్" అన్నారు.నిర్మాత ఎస్ ఎస్ కార్తికేయ మాట్లాడుతూ.. "నిర్మాతగా ఇది నా మొదటి సినిమా. ఇది ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేసే సినిమా. ఇది డెబ్యూ డైరెక్టర్ తీసిన సినిమాలా ఉండదు. ఈ సినిమాలో ప్రతి సీన్ కొత్తగా ఉండేలా దర్శకుడు శశాంక్ మంచి ఔట్ పుట్ ఇచ్చారు. నిర్మాత అంటే ఇలాగే ఉండాలి అని శోబు గారిని చూసి నేర్చుకున్నా. షోయింగ్ బిజినెస్ అని నా బ్యానర్ పేరు పెట్టిందే కీరవాణి బాబాయ్. ఆయనకు స్పెషల్ థాంక్స్. ఫాహద్ ఫాజిల్ సినిమాలంటే నాకు పిచ్చి. ఆ పిచ్చిలోనే శాశాంక్ కథ విని ఫాహద్ ఫాజిల్ కి ఈ కథ చెప్పాలని అన్నా. ఆయన ఈ సినిమా చేయడం చాలా హ్యాపీ. బాబా (రాజమౌళి) మీ పేరును

త్రివిక్రమ్ శ్రీనివాస్ ఎప్పుడూ గడ్డంతోనే కనిపిస్తారు.. కారణేమేంటో తెలుసా?



మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. డైలాగ్ రైటర్ గా ,సినీ రచయితగా, దర్శకుడిగా, నిర్మాతగా తెలుగు సినిమా ఇండస్ట్రీలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు త్రివిక్రమ్. ముఖ్యంగా టాలీవుడ్ లో ఫ్యామిలీ ఓరియంటెడ్ సినిమాలకు ఆయన కేరాఫ్ అడ్రస్ గా మారిపోయారు. నువ్వే నువ్వే, అతడు, జల్సా, ఖలేజా, జులాయి, అత్తారింటికి దారేది, సన్ ఆఫ్ సత్యమూర్తి, అ ఆ, అరవింద సమేత, అల వైకుంఠపురములో, గుంటూరు కారం సినిమాలతో తెలుగులో స్టార్ డైరెక్టర్ గా గుర్తింపు తెచ్చుకున్నారు త్రివిక్రమ్. ప్రస్తుతం విక్టరీ వెంకటేష్ తో కలిసి ఆదర్శ కుటుంబం హౌస్ నెంబర్ 47 అనే మరో ఫ్యామిలీ ఓరియంటెడ్ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన పోస్టర్స్, గ్లింప్స్, సాంగ్ ఆడియెన్స్ ను అమితంగా ఆకట్టుకున్నాయి. అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా అక్టోబర్ 9వ తేదీన రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్ కార్యక్రమాల్లో స్పీడ్ పెంచారు. హీరో వెంకటేష్, డైరెక్టర్ త్రివిక్రమ్ కూడా వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో విక్టరీ వెంకటేష్ తో కలిసి త్రివిక్రమ్ శ్రీనివాస్ స్టార్ యాంకర్ సుమతో ఒక స్పెషల్ ఇంటర్వ్యూ నిర్వహించారు.ఈ ఇంటర్వ్యూలో భాగంగా వెంకీ, త్రివిక్రమ్ ల వ్యక్తిగత విషయాలతో పాటు వారి సినిమాలకు సంబంధించిన ఎన్నో విషయాల గురించి సుమ సరదాగా ముచ్చటించారు. ఈ నేపథ్యంలోనే సుమ త్రివిక్రమ్ తో మాట్లాడుతూ.. 'అత్తారింటికి దారేది సినిమాలో పవన్ కల్యాణ్ చెప్పిన విధంగా సింహం మాత్రమే కాదు త్రివిక్రమ్ కూడా గడ్డం గీసుకోరు ఎందుకు? అని ప్రశ్నించింది. దీనికి త్రివిక్రమ్ సమాధానం చెబుతూ 'పెళ్లయిన కొత్తలో నా భార్య కూడా గడ్డం లేకుండా చూసింది. అయితే అప్పటినుంచి నేను ఇలా గడ్డంతోనే ఉన్నాను. నేను గడ్డం తీసేస్తే బహుశా నన్ను ఎవరు గుర్తుపట్టరేమో అందుకే తీయట్లేదు. నా ఆధార్ కార్డ్ ,పాస్ పోర్ట్ అన్నింటిలో కూడా నా ఫోటో గడ్డంతోనే ఉంది. ఇప్పుడు గడ్డం తీసేస్తే ఇమిగ్రేషన్ సమస్యలు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి. అందుకే

ఓ చిన్నపిల్లని పెళ్లి చేసుకున్నా.



సినిమా ఇండస్ట్రీలో ఉన్న అందమైన జోడీల్లో ఫహద్ ఫాజిల్, నజ్రియా నజీమ్ జంట కూడా ఒకటి. 2014లో పెళ్లి చేసుకున్న ఈ దంపతులు ఎంతో అన్యోన్యంగా ఉంటారు. ఆ మధ్యన వీరు విడాకులు తీసుకుంటున్నారని వార్తలు వచ్చినా అవి రూమర్లుగానే మిగిలిపోయాయి. ఫహద్ ఫాజిల్, నజ్రియా నజీమ్‌లది ప్రేమ వివాహం. వీరు 'బెంగళూరు డేస్' సినిమాలో భార్యాభర్తలుగా నటించారు. ఆ సినిమా సమయంలోనే వీరిద్దరి మధ్య ప్రేమ మొదలైంది. ఆ తర్వాత ఇరు పెద్దల ఆశీర్వాదంతో 2014లో వీరు పెళ్లిపీటలెక్కారు. కాగా ఈ జంట ఎంతో అన్యోన్యంగా ఉన్నప్పటికీ తమ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను పెద్దగా బయటకు చెప్పరు. అయితే అప్పుడప్పుడు ఇంటర్వ్యూల్లో ఫహద్- నజ్రియా సరదాగా చేసే వ్యాఖ్యలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటుటాయి. అలా తాజాగా మరోసారి తన భార్య నజ్రియాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు ఫహద్. వివరాల్లోకి వెళితే.. ఫాజిల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్'. శశాంక్ యేలేటి తెరకెక్కించిన ఈ సినిమాలో , సారా పాలేకర్, సౌరభ్ సచ్దేవ్ కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఈ శుక్రవారం (అక్టోబర్ 02)న ప్రేక్షకుల ముందుకు రానుంది.'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' నిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొన్న ఫహద్ ఫాజిల్ సారా పాలేకర్ గురించి మాట్లాడారు. సినిమా షూటింగ్ సమయంలో ఆమె చూపించిన ఓపిక, నటన కోసం చేసిన సన్నాహకాలను ఫహద్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఇదే క్రమంలో తన భార్య నజ్రియాను

బిగ్ బాస్ ఇంట్లో టెన్షన్.. ఆమె బ్యాక్ బిచ్చింగ్ స్టార్.. అతను కన్నింగ్



బిగ్ బాస్ ఇంట్లో మూడో వారం కెప్టెన్సీ కంటెండర్ టాస్కులు ఆసక్తికరంగా సాగుతున్నాయి. కంటెస్టెంట్ల మధ్య పోటీ, గొడవలు, భావోద్వేగాలు ఒకవైపు కొనసాగుతుండగా.. మరోవైపు ఇంటి సభ్యుల ఆటతీరుపై బయట ప్రేక్షకుల్లో ఉన్న అభిప్రాయాలను బిగ్ బాస్ స్క్రీన్‌పై చూపించడం హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా షాలినీ, రాం ప్రసాద్, త్రిగుణ్, వర్షిణి, సుధీర్‌లపై వచ్చిన కామెంట్లు ఇంట్లో చర్చకు దారితీశాయి. కెప్టెన్సీ కంటెండర్ టాస్కుల్లో భాగంగా రెండు బజర్‌లను ముందుగా ఎవరు టచ్ చేశారనే దానిపై నరేష్, వంశీ మధ్య వివాదం తలెత్తింది. ఈ విషయాన్ని తేల్చే బాధ్యత త్రిగుణ్‌పై పడింది. మొదట నరేష్ ముందుగా బజర్ పట్టుకున్నాడని చెప్పిన త్రిగుణ్.. ఆ తర్వాత తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. చివరకు వంశీనే ముందుగా బజర్ టచ్ చేశాడని ప్రకటించాడు. ఒకవేళ తన నిర్ణయం తప్పయితే దానికి తానే బాధ్యత వహించి పనిష్మెంట్ తీసుకుంటానని త్రిగుణ్ చెప్పడం ఆసక్తికరంగా మారింది.

మరో టాస్క్‌లో వంశీ, ఝాన్సీ పోటీ పడగా.. ఝాన్సీ విజయం సాధించింది. దీంతో ఆమెకు కెప్టెన్సీ కంటెండర్‌గా నిలిచే అవకాశం రావడంతో పాటు ఫ్యామిలీ ఫోటోను పొందే ఛాన్స్ కూడా దక్కింది. అయితే తనకు లభించిన ఆప్షన్స్‌లో నరేష్‌కు సంబంధించిన లెటర్‌ను ఎంచుకున్న ఝాన్సీ.. దాన్ని ముక్కలు చేయడంతో నరేష్‌కు టెన్షన్ మొదలైంది. తర్వాత కంటెస్టెంట్లకు కాస్త రిలీఫ్ ఇచ్చేలా గార్డెన్ ఏరియాలోకి బిగ్ బాస్ భారీగా ఫుడ్ పంపించాడు. ఇంటి సభ్యులంతా కలిసి ఫుడ్‌ను ఎంజాయ్ చేశారు. కానీ ఆ ఆనందం

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.